VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

706727

సంపుటి 14 సంచిక 35 | విజయవాడ • 18-4-1964 శనివారం | 6 పేజీలు 7 న.పై.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక నెలకు	2 40	2 60

కమ్యూనిస్టు పార్టీలలో చీలికలు కల్పిస్తూన్న చైనా నాయకుల ధోరణి ప్రమాదకరం

కాశ్మీర్ శాసనసభలో బిల్లుకి పాక్ నిరసన

భద్రతా సంఘానికి లేఖ

జనాస, ఏప్రిల్ 16

ప్రస్తుతం కాశ్మీర్ పనరె - రియాసల్, ప్రధాని పదవుల పేరులను, శక్తిని రాష్ట్రాల్లోని ఆయా పదవుల పేరుల్లాగానే గవర్నరు, ముఖ్యమంత్రి అని మార్చేందుకూ, ప్రత్యేక కాశ్మీర్ పతాకాన్ని తొలగించి భారత రిపబ్లిక్ పతాకాన్ని ప్రతిష్ఠించేందుకూ కాశ్మీర్ శాసన సభలో ఒక బిల్లును ప్రవేశపెట్టినందుకు తన నిరసనను తెలుపుతూ, పాక్ ప్రభుత్వం నేడు భద్రతా సంఘానికి ఒక లేఖ రాసింది.

భద్రతా సంఘం తీర్మానాలు, నిర్ణయాలకు భారతదేశం ఏమీ విలువ ఇవ్వడంలేదని ఈ బిల్లును ప్రవేశపెట్టడంవల్ల స్పష్టమవుతూందని ఈ లేఖలో వ్యాఖ్యానించాడు

5000 మంది గ్రామోద్యోగుల రాజీనామా

తంజావూరు జిల్లాలో

తంజావూరు, ఏప్రిల్ 16

తంజావూరుజిల్లాకు చెందిన 5 వేల మంది గ్రామోద్యోగులు, ప్రభుత్వం తమ ఇబ్బందులను తీర్చనందుకు నిరసనగా నేడు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు.

మంగలావల్లూర్‌లో ఇటీవల గ్రామోద్యోగుల సమావేశమై తీసుకున్న నిర్ణయానుసారంగా వీరంతా రాజీనామా చేశారు. గ్రామోద్యోగులు మూకుమ్మడిగా ఈ నెల 16 న రాజీనామా చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది.

పట్టుకోట్టై డివిజన్‌లో పెరవుర్నివద్ద జమాబందీ క్యాంపులో ఉన్న జిల్లా కలెక్టర్ శ్రీ దేవనారాయణన్‌కు గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులు ఈ రాజీనామాపత్రాలను అందజేశారు.

జిల్లాలోని ఆరు రెవెన్యూ డివిజన్లలోనూ మొత్తం 11 వేల మంది గ్రామోద్యోగులున్నారు.

సింహళ కమ్యూనిస్టుపార్టీ సభలో కార్యదర్శి కునేమన్ ఉద్ఘాటన

కొలంబో, ఏప్రిల్ 16

ఆయా దేశాల కమ్యూనిస్టుపార్టీలలోనూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, ప్రజాస్వామిక ఉద్యమాల్లోనూ చీలికలు లేవడానికి జరుగుతూన్న ప్రయత్నాలను బాహాటంగా సమర్థిస్తూ ప్రోత్సహిస్తున్నందుకు చైనా కమ్యూనిస్టు నాయకులను సింహళ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పీటర్ కునేమన్ నేడు సింహళపార్టీ ఏడవ మహాసభలో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ తీవ్రంగా ఖండించారు.

"ఇది సహించదగినికి వీలులేని ప్రమాదకర పరిస్థితి. సిద్ధాంతం ఒకయంలోనూ, వ్యూహం విషయంలోనూ, నిర్మాణం విషయంలోనూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, శాంతి, జాతీయవిముక్తి, సోషలిజమ్, కమ్యూనిజాలకై ప్రపంచ వ్యాప్తంగా సాగుతూన్న పోరాట విజయానికి, ఇది ముప్పుతెచ్చిపెడుతూంది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను బలపరచవలసిందిగానూ, విచ్ఛిన్నకులను ఖండితంగా వ్యతిరేకించవలసిందిగానూ, వారి దుష్టసన్నాహాలను భగ్నం చేసేందుకు తగిన సూచనలను చేయవలసిందిగానూ ఆయన మహాసభను కోరారు.

నేడు ప్రారంభమైన ఈ మహాసభకు సోవియట్, తూర్పుజర్మనీ, మంగోలియా, హంగరీ, జకోస్లావేకియా, ఆస్ట్రేలియా, సూడాన్, ఇటలీ, ఫ్రాన్స్, కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ దేశాల నుండి సౌహార్ద ప్రతినిధులు వచ్చారు. మరొక ముప్పై దేశాల కమ్యూనిస్టుపార్టీలూ, సింహళంలోని శ్రీ లంక సమసమాజపార్టీ, మహాజన ఏక్‌సత్ పెరమున పార్టీలూ, ఈ మహాసభకు సందేశాలు పంపాయి.

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై భారత, చైనా దేశాల సమావేశమై సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదుర్చుకునేలా మరొకసారి ప్రయత్నించవలసిందిగా కునేమన్ ప్రవేశపెట్టిన రాజకీయ తీర్మానం సింహళ ప్రభుత్వాన్ని కోరుతూంది. భారత - చైనా సరిహద్దు తగాదా పరిష్కారానికై తిరిగి కొత్తగా చొరవతీసుకోవలసిన సమయం వచ్చిందని తాము విశ్వసిస్తున్నాము. కాబట్టి ఈ విజ్ఞప్తి చేస్తున్నామని ఈ తీర్మానంలో తెలిపారు.

(మణ్యుగదాసన్ నాయకత్వం క్రింద కొంత మంది విచ్ఛిన్నకులు పార్టీ నుండి చీలిపోయి పోటీ పార్టీని పెట్టి, ఇటీవలనే ఏడవ పార్టీ మహాసభ అంటూ ఒక సభ జరిపారు.)

మిజోహిల్ జిల్లాకు 7809 మంది వలస

తూర్పు పాకిస్తాన్‌నుండి

షిల్లాంగ్, ఏప్రిల్ 15

తూర్పు పాకిస్తాన్ నుండి మొత్తం 7806 మంది కాందిశీకులు మిజోహిల్స్ జిల్లాలో 9 వలస వచ్చారని ఇక్కడికి అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

ఇలా వచ్చిన వారిలో మెజారిటీ మంది బుద్ధులు. తమపై పాకిస్తాన్ సైనికులు, పోలీసులు జరిపిన హింసా కాండ పరిణామంగా ఈశాన్య ప్రాంతాలలోని భారతదేశంలో తలదాచు కొనేందుకు వచ్చారు.

గోపాలన్, నంబూద్రిపాద్ తప్పుడువిధానాలపైపోరాటం

సాగించటంతప్ప మార్గాంతరం లేదని శ్రీ అచ్యుత మేనన్

తిరువనంతపురం, ఏప్రిల్ 16

"శ్రీయుతులు ఏ. కె. గోపాలన్, నంబూద్రిపాద్‌లు పెద్దనాయకులేఅయినప్పటికీ వారి తప్పుడు విధానాలను వ్యతిరేకంగాపోరాటం మినహా గత్యంతరం లేదు." అని కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్యుత మేనన్ నేడిక్కడ అన్నారు.

కమ్యూనిస్టులలో చీలికలు వస్తే, కేరళలో పార్టీ బలహీనం కావటం సాధారణంగా తప్పదని, చీలికవల్ల వచ్చే సంవత్సరం రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికలలో పార్టీకుండే అవకాశాలకుకూడా దెబ్బతగులుతుందని అన్నారు.

ఢిల్లీనుండి నేడిక్కడికి తిరిగి వచ్చిన శ్రీ మేనన్ పత్రికలవారికి సమాధానమిస్తూ, పై విధంగా అన్నారు.

అతివాదుల పనేవారికి కేరళలో ఏమైనా బలముందా? ఎక్కువ బలాన్ని కూడగట్టగలరా అని అడిగిన ప్రశ్నకు ఆ విషయమై ఇప్పుడు చెప్పటం కష్టం అన్నారు.

క్రిస్టియానియన్‌ల వంటి ప్రతా ఉద్యమాలలో చీలిక తేవడానికి అతివాదుల పనుపనే వారు ప్రయత్నించితే కొంత గందరగోళం ఏర్పడుతుంది. చిక్కులు ఏర్పడతాయి." అన్నారు.

పార్టీలో వచ్చిన విభేదాలవల్ల "కేరళలో జరిగే సాధారణ ఎన్నికల" పట్టుగల పై బరిలో మార్పుండ సక్కరలేదని కేరళకు చెందిన 7 గురు జాతీయసమితి సభ్యులుచేసిన ప్రకటన ప్రస్తావించి, ఆ ప్రకటనను వారు చిత్తుపత్రిలో చేసినట్లయితే, వారు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి, చీలికను తప్పించాలని అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించాలనే విషయంలో, పార్టీ విధానం స్పష్టంగాను, అచ్చిత మైనదిగానూ ఉంటని, ఈ విషయమై ఎవరూ సందేహించనక్కరలేదనీ చెప్పారు. కాంగ్రెస్‌ను వ్యతిరేకంగా ఐక్య సంఘటన ఉండాలనే తీర్మానానికి పార్టీ కట్టుబడి వుంటుందన్నారు. ఏదైనా పొరబాటుగా జరిగితే రాష్ట్ర సమితిపై అరాండం వేసేదృష్టితో వారా ప్రకటన చేసినట్లున్నదని ఆయన చెప్పారు.

జాతీయసమితిలోవున్న 18 మంది కేరళ సభ్యులలో 7 గురు మాత్రమే "అతివాదులవ ఉదేశారివారో వున్నారని చెల్లించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పార్టీ సభ్యత్వం 25 వేలనీ, 1962 తర్వాత సభ్యత్వం చేర్పింపలేదనీ అన్నారు.

సన్నాయిలుగ సభ్యులు కొంతమంది జిల్లా కమిటీ కార్యదర్శులుగా వున్నందున వారి పదవులు తప్పనిసరిగా ఎన్నిక జరుగుతుందన్నారు. నంబూద్రిపాద్ స్థానంలో కాసనసభ పార్టీకి నూతన నాయకుని ఎన్నిక జరుగుతుందనీ, కొన్ని నెలల తర్వాత శాసన సభ సమావేశం జరుగుతుంది గనుక, ఇది సత్వర సమస్య కాదని ఆయన వివరించారు.

'డాంగే లేఖల్ని' బయట పెట్టింది తామే అని గోపాలన్ ఒప్పుకోలు

మద్రాసు, ఏప్రిల్ 16

శ్రీ డాంగే రాసినవని ఆరోపిస్తున్న లేఖలను "వెలుగులోకి" తెచ్చింది తామే అని, కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్నక ముఠా ముఖ్యనాయకులలో ఒకరయిన శ్రీ ఏ. కె. గోపాలన్, నేడు మద్రాసులో, స్థానికంగా ఉన్న తమ అనుయాయులు కొందరు ఏర్పాటు చేసిన ఒకసభలో ప్రసంగిస్తూ వెల్లడి చేశారు.

"ఈ లేఖలను మేము వెలుగులోకి తెచ్చి, ఆ విషయమై ఒక దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయమని గట్టిగా అడిగాము. కాబట్టే మాకు చైనా ఏజెంటులనీ, చైనా అనుకూలురనీ ముద్ర వేశారు. పమ్మల్ని ప్రభుత్వానికి పట్టివ్వాలనుకొంటున్నారు"ని ఆయన మరొక ఆరోపణ చేశారు.

పార్టీలో చీలికకు ఈ లేఖల ఉదంతమే కారణమనీ, సలహైజ్ యేళ్ళ నాకు రాసినవని అంటున్న లేఖలను ఇప్పుడు త్రవ్వితీసి ఉంచవలసిందికాదని కొందరంటున్నారని చెప్పి, డాంగే 40 ఏళ్ళనాడు వీమిచేశారన్నది సమస్య కాదనీ, ఆయన దోరజీ అసలు సమస్య అని ఆయన అన్నారు. "అదేధోరణీ, బలహీనతా" ఇప్పటికీ డాంగేలో ఉన్నవని చిత్రించారు.

పార్టీలో చీలిక తెస్తున్నది 'అతివాదు'లు కాదనీ, శ్రీ డాంగే, ఆయన అనుచరులే చీలిక తెస్తున్నారని ఆయన అన్నారు.

"డాంగే, ఆయన గ్రూపూ" విజయవాడ మహాసభ తీర్మానానికి విరుద్ధంగా సంస్కరణవాద రాజకీయ వంతాలూ, ముఠా పద్ధతులనూ అనుసరిస్తున్నారని ఆయన ఆరోపించారు. వారు కాంగ్రెసులో ఐక్యసంఘటనను కోరుతూ బూర్జువా వర్గం తోకపుచ్చుకు పోతున్నారనీ "అవధంగా గుర్తుపెట్టబడిదారులను బలపరుస్తున్నారనీ, కమ్యూనిస్టుపార్టీ పెన్ను విరగగొడుతున్నారు"నీ ఆయన చిత్రించారు.

పార్టీలో అధిక సంఖ్యాకులు తమ వెనుకే ఉంటారనీ, "అసలైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ" ఏర్పడిబలపడగలదని ఆయన అన్నారు.

లావోస్‌రాజధానిలో తిరుగుబాటు?

బాంకాక్‌లో వదంతి

బాంకాక్, ఏప్రిల్ 18

లావోస్ రాజధాని అయిన వియంతియానెలో నేడొక తిరుగుబాటు జరిగినట్లు ఇక్కడ తాయిలాండ్ ప్రభుత్వవర్గాలకు వార్త లందాయి.

పొనీ సానానికాన్ అనే ఆయన ఈతిరుగుబాటుకు నాయకత్వం వహించాడనికూడా ఈ వార్తలు తెలుపుతున్నాయి.

తిరుగుబాటు విషయమై విలేకరులు అడుగగా, తానూ అటువంటి వార్త విన్నానని లావోస్ రాయబారి జవాబు చెప్పాడు.

బ్రిటిష్ విదేశాంగ శాఖకుగాని, లండన్‌లోని లావోస్ రాయబారికిగాని ఈ విషయం రాదని, బౌనని వార్తలేమీ అందలేదని లండన్ వార్త.

ఐరాసలో చైనాకు సభ్యత్వం ఉండాలి

రాల్ఫ్‌బంచ్ ప్రకటన

కరాచి, ఏప్రిల్ 16

ప్రధానైనాకు ఐరాసలో సభ్యత్వం లేకపోవటం ఆ సంస్థ బలహీనతకు నిదర్శనమని ఐరాస ఉపకార్యదర్శి రాల్ఫ్ బంచ్ నేడన్నారు.

తన రాజకీయ నిర్ణయాలను బల ప్రయోగంతో అనులుపరచ పూనుకోవడం ఐరాస ప్రదర్శించే పక్షంలో అని తప్పకుగలదని ధాత్రియ బంచ్ అన్నారు.

తాను ఈ మధ్య అయూబ్‌ఖాన్‌ను కలుసుకున్నప్పుడు కాశ్మీరులోసహా అనేక సమస్యలను తాను చర్చించినట్టు బంచ్ తెలిపారు.

షోలాపూర్ చేనేత కార్మికుల విజయం

షోలాపూర్, ఏప్రిల్ 16

షోలాపూర్‌లో లాల్ బావుటా చేనేత కార్మికసంఘం జరిపిన కృషి ఫలితంగా తివారుకు (4 చీరలకు) 50 న.పై. రూపాయల కూలి పెంచింది.

మావో సేటుంగ్ ప్రభృతుల సందేశాలు

పెకింగ్, ఏప్రిల్ 16

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావో సేటుంగ్ యితర కమ్యూనిస్టు నాయకులు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ 70 వ జన్మదినోత్సవం సందర్భంలో పంపిన సందేశాలలో రష్యా చైనా ఐక్యతను బలపర్చారని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ సందేశంలో ఇంకా ఇలా వుంది:

"మీకు మాకు మధ్య మార్క్సిజం-లెనినిజానికి సంబంధించిన అనేక సిద్ధాంతాలపై విభేదాలు ఉన్నప్పటికీ, ఐక్యత లోపించినప్పటికీ ఇదంతా తాత్కాలికమేనని మేము గాఢంగా విశ్వసిస్తున్నాం.

పెద్దయెత్తున ప్రపంచ సంక్షోభం సంభవించే పక్షంలో ఈ రెండుపార్టీలు, రెండు దేశాలు ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉభయప్రజలు ఐక్యంగా నిలబడతారనడం నిస్సందేహం అని తెలియచేశారు.

మన ఐక్యతముందు సామ్రాజ్యవాదులు అభివృద్ధి నిరోధకులు వణికిపోవాలి. వారు ఓటమి చెందడం భాయం. చైనా-సోవియట్ యూనియన్ ప్రజల మహా ఐక్యత వర్ధిల్లాలి అజేయమైన విప్లవ మార్క్సిజం - లెనినిజం వర్ధిల్లాలి."

ఈ సందేశంపై చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావో-సే-టుంగ్, చైనా ప్రధాన మంత్రి చౌ-ఎన్-లై సంతకాలుచేశారు.

ఇన్‌కమ్‌టాక్సు చెల్లించే వారికి సదుపాయాలు

లోక్‌సభలో ఆర్థిక మంత్రి ప్రకటన

పెట్టుబడిదార్లకు కూడ అదనపు సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

తక్కువ ఆదాయం వచ్చే వారికి ఇన్‌కమ్‌టాక్సు చెల్లింపులో కొన్ని సౌకర్యాలను కలిగించటం నేడు లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒకప్రకటన చేశారు.

ఇన్‌కమ్‌టాక్సు చెల్లించవలసినవారి రాబడి కనిష్టపరిమితిని ఇంకా కొంచెం పెంచారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తన పన్నుల ప్రతిపాదనలను అమలు జరపడానికై ఉద్దేశించిన ఆర్థిక బిల్లును ప్రతిపాదించటం శ్రీ కృష్ణమాచారి ఈ సౌకర్యాలను ప్రకటించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అమలుకు వచ్చే యూనుటీ డిపాజిట్ల విషయంలో ఏడాదికి రు. 15000 అంతకంటే మించి ఆదాయం వచ్చే వారు డిపాజిట్లు పుంచకూడ దేనా అనే విషయం వారికే వదలివేయబడింది. అయితే వారు అదనంగా ఇన్‌కమ్‌టాక్సు చెల్లించవలసి వుంటుంది.

కంపెనీలపై విధించిన పన్నులలో ఈ క్రింది మార్పులు చేయబడినాయి:

కొత్తగా విదేశాలనుండి దిగుమతి చేసుకొనే పాత యంత్రాలకు అభివృద్ధి రిబేట్‌ను వర్తింపజేస్తారు.

పారిశ్రామిక రేయాన్ నూలుపై సుంకం రేటును కూడా ఆర్థిక మంత్రి తగ్గించారు. సుంకం, కిలోగ్రాముకు నాలుగు రూపాయల నుండి రెండు రూపాయల 67 నయా పైసలు తగ్గించబడింది.

ఇన్‌కమ్‌టాక్సులో చేయబడిన మినహాయింపులు 20 వేల రూపాయల ఆదాయంవచ్చే వారికే వర్తింప జేశారు.

ఇన్‌కమ్‌టాక్సు విధించబడే నికర పరిమితి మూడు వేల రూపాయల నుండి మూడు వేల రెండు వందల రూపాయలకు పెంచబడింది.

వివాహమైన వ్యక్తికి ఒక బిడ్డకంటే హెచ్చుగా వున్నట్లయితే ఇన్‌కమ్‌టాక్సు విధించడానికి గరిష్ట రాబడిని రు. 3000 నుండి రూ. 4000 రు పెంచబడింది.

వ్యక్తులకు పెట్టుబడులపై వచ్చే ఆదాయాలలో, అవి స్వల్ప కాలపు ఆదాయాలుకాని పక్షంలో మొదట 5 వేల ఆదాయం పైన పన్ను అసలు ఉండదు.

వ్యక్తి మొత్తం ఆదాయం 10 వేలకు మించకుండా ఉన్నట్లయితే అప్పుడు కూడా అతని ఆదాయంపై పన్ను ఉండదు.

అన్యుటీ డిపాజిట్లు చెల్లించదగినవారు అన్యుటీ డిపాజిట్ మొత్తానికి, ఆ డిపాజిటు చెల్లింపని పక్షంలో వ్యక్తి ఆదాయానికిగల లేదాలో 50 శాతాన్ని ఆదాయపు పన్నుగా చెల్లించాలి.

5 లక్షల మొత్తం ఆదాయాన్ని మించని కంపెనీలఆదాయాలలో, ఆ కంపెనీలు కేవలం సరుకుల తయారీపరిశ్రమలు మాత్రమే అయిన్న పక్షంలో, మొదటి రెండులక్షల ఆదాయం పైన 50 శాతం పన్ను విధించబడుతుంది.

బోనస్సు షేరుల విషయంలో కూడా ఆర్థిక మంత్రి కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు.

సంపదపన్నును పసూలుచేసే సందర్భంలో ఇవివరకు ప్రతిపాదించినట్లు ప్రొబేటు అలవెన్సులో 50 శాతంగాక, మొత్తం ప్రొబేటు అలవెన్సు అంతా మినహాయించబడుతుంది. 85 శాతం మేరకు సంపదపన్ను చెల్లించటంవల్ల తమదేమీ మిగలటంలేదని సంపన్నవర్గాలుచేసిన ఆందోళన పరిశీలనా ఈ మినహాయింపును అర్థికమంత్రి ప్రకటించారు.

కృశ్చేవ్‌కు 'సోవియట్ వీర' బిరుదు

మాస్కో, ఏప్రిల్ 17

సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు, ఆయన చెల్లెవరవ జన్మదినోత్సవం సందర్భంలో నేడు "సోవియట్ వీర" బిరుద ప్రదానం జరిగిందని

(మిగతా 5 వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడిక్కడ సమావేశమై జాతీయ సమితి చేసిన నిర్ణయాలదృష్ట్యా పార్టీలో వచ్చే పరిణామాలను గురించి చర్చించిందని పి.టి.ఐ. వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

అతివాద దుందుడుకు వాదులూ, నంబూద్రిపాద్, జ్యోతిబాసులు, పార్టీపై బాహాటంగా తిరుగుబాటుచేసిన దృష్ట్యా, పార్టీ రేపుకోవలసిన భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి కార్యవర్గం చర్చించింది.

గోవిందన్‌నాయర్, భవానీసేన్‌లను బెంగాల్ పార్టీ పరిస్థితినిగురించి ప్రత్యక్షంగా పరిశీలించడానికి కలకత్తా పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

పార్టీ 7 వ. మహాసభకు డాక్యుమెంట్లకు తుదిరూపం యివ్వడానికి జాతీయ సమితి మే 12 నుండి 22 వ తేదీవరకూ ఢిల్లీలో సమావేశం కావాలని కార్యవర్గం నిర్ణయించింది.

మే మొదటి వారానికల్లా డాక్యుమెంట్లను తయారుచేయాలని కార్యవర్గం కమిషన్లకు ఆదేశించింది.

సమావేశానికి హాజరయినవారిలో డాంగే, పి. సి. జోషి, డాక్టర్ జె. ఎ. అహ్మద్, మోగేంద్రశర్మ, భవానీసేన్, హెచ్. కె. వ్యాస్, యస్. యస్. గోపాలన్‌నాయర్, చంద్ర రాజేశ్వరరావు, తదితరులు వున్నారు.

నేడిక్కడ సమావేశమయిన కేంద్రకార్యవర్గం లోక్‌సభలో కమ్యూనిస్టు పక్షనాయకుడిని నిర్ణయించినట్టు తెలుస్తూంది.

పార్టీ సంప్రదాయం ప్రకారం శాసనసభా పార్టీ నాయకుని ఆయా రాష్ట్రాల సమితులూ, పార్లమెంటరీ పార్టీ నాయకులను కేంద్ర కార్యవర్గమూ నామినేట్ చేస్తాయి.

32 మంది జాతీయ సమితి సభ్యులను పార్టీ సభ్యత్వంనుండి సస్పెండ్ చేస్తూ సమితి చేసిన తీర్మానాన్ని దాను బలపరుస్తున్నట్టుగా పార్టీ జాతీయసమితి సభ్యులు మాస్టరు సింగ్. (పంజాబ్) కేంద్ర కార్యదర్శి వర్గానికి నేడు

(మిగతా 5 వ పేజీలో)

ఏప్రిల్ 25 నుండి విద్యుత్ కార్మిక సమ్మె

రాష్ట్ర సంఘాధ్యక్ష, కార్యదర్శుల ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 15

ఏప్రిల్ 25 వ తేదీనుండి సమ్మె చేస్తానని ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం ప్రభుత్వానికి నోటీసు యిచ్చిందని సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహం, ప్రధాన కార్యదర్శి శ్రీ చలపతి రావుగార్లు నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలియ జేశారు.

కార్మికులు తమ కోర్కెల సాధనకు చేసిన అన్ని ప్రయత్నాలూ విఫలమైన తరువాతనే, యూనియన్ యీ నిర్ణయాన్ని చేయవలసి వచ్చిందని కూడా ఆ ప్రకటనలో తెలియ జేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలావుంది:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచక్షణా విధానాన్ని, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోంది. ప్రభుత్వం, మొదట ప్రభుత్వ సంస్థలలో పనిచేసే కార్మికులను వేతనాల కమిటీ సూచనలనుండి మినహాయించింది. ఎంతో ఆందోళనచేసిన తరువాత హనుమంతరావు కమిటీసూచనలను ప్రభుత్వం అమలు జరిపింది. కాని, కరువుభత్యాన్ని జీవన వ్యయసూచికతో జతపరచాలని ఆ కమిటీ చేసిన సూచనను నిరాకరించింది. వేతనాల కమిటీ సూచనలకంటె విద్యుచ్ఛక్తి కార్మికులకు తక్కువ మూలవేతనం, కరువుభత్యం యిస్తున్నారు.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు కరువుభత్యం మూలవేతనంలో కలిపివేసినప్పుడు కూడా, అది విద్యుచ్ఛక్తి కార్మికులకు అమలు జరపలేదు. ఇటీవల యిచ్చిన అందు రూపాయల తాత్కాలిక హెచ్చింపునుకూడా విద్యుచ్ఛక్తి కార్మికులకు వర్తింపచేయలేదు. ఈ పొరపాట్లు సవరించి దానికి ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రభుత్వం, విద్యుచ్ఛక్తిబోర్డు వీటిని అంగీకరించడానికి నిరాకరించాయి.

రాష్ట్ర, కేంద్రస్థాయి కార్మిక సంఘాలూ ప్రైవేటు పరిశ్రమలకు వర్తించిన సూత్రాల ప్రకారం కరువుభత్యాన్ని జీవనవ్యయ సూచికతో జతపర్చాలని సూచించాయి. కాని వీటిని అమలు జరపటానికి ప్రభుత్వం నిరాకరించింది.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని, ఇతర ప్రభుత్వోద్యోగుల కిచ్చినట్లుగానే వేతనాలను, కరువుభత్యాన్ని యిచ్చే విషయాన్ని పరిశీలించాలి.

విద్యుచ్ఛక్తి కార్మికుల పాత్ర, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కార్మికులకు తెలుసు. అందుకనే 1961 సంవత్సరంనుండి ఓపికతో వేచి ఉన్నారు. ఏ విధంగానూ ఆలస్యం కర్థిందాలని విద్యుచ్ఛక్తి కార్మికసంఘం తలపటం లేదు. ఈ తీవ్ర చర్యకు కార్మికులు పూనుకోటానికి, ప్రభుత్వం, విద్యుచ్ఛక్తి బోర్డు అనుసరించిన మొండివైఖరే కారణం.

"విద్యుచ్ఛక్తి శాఖలోని ఉద్యోగులు ప్రభుత్వసర్వీసులలోనే ఉంటారు. ప్రభుత్వంలో గానీ, విద్యుచ్ఛక్తిబోర్డుక్రిందగానీ వారు ఏపే సమయాలలో ఏ ఏ ఉద్యోగాలలో ఉన్నారో వాటిలోనే పనిచేస్తారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు నిబంధి ఇరువను కరిస్తుంది"ని ఆంధ్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు తన సాంవత్సరిక ఆర్థిక నివేదికలో తెలియజేసింది.

కార్మికులతోకూడా కలుపుకొని ఉద్యోగులందరు ప్రభుత్వోద్యోగులుగానే ఉంటారు. ఒకేశాఖలో పనిచేసే ఇంజనీర్ల, అకౌంటెంట్లు, గుమాస్తాలు, సూపర్‌వైజర్లు, జవాన్లు, కెమిస్టుల వేతనాలను పునర్నిర్ణయించారు. కాని ఆపరేషన్ సబార్డినేటు సర్వీసులో ఉన్న వారికి, వర్క్‌వార్జీదు కార్మికులకు, రోజుకూలీలకు మాత్రం వేతనాలు మార్చలేదు. ఆపరేషన్ సబార్డినేటు సర్వీసులో ఎనిమిదివేల మంది, రోజుకూలీలుగా 15 వేలమంది కార్మికులు ఒక రూపాయి ముప్పై ఒక్క నయాపైసలనుండి ఒక రూపాయి యాభై నయాపైసల వేతనంమీద పనిచేస్తున్నారు.

రోజువారీ రేటు ప్రకారం వేతనాల స్కేళ్లను పునర్నిర్ణయించాలి. కరువుభత్యాన్ని జీవన వ్యయ సూచికతో జతపర్చాలి. మూడు సంవత్సరాలపాటు సర్వీసులో ఉన్నవారిని ఖాయపర్చాలి.

ఆహారధాన్యాల అధిక ధరలవల్ల దీర్ఘకాల పరిస్థితిపై చర్చించడానికి త్వరలోనే ఆహారధాన్యాల వ్యాపార మహాసభను జరపాలని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంకు మదురై - రామ్నాడ్‌జిల్లాల వాణిజ్య పరిశ్రమల మండలి సూచించింది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 17

విజయవాడలో నేడు ఉష్ణోగ్రత 113 డిగ్రీలు ఉన్నది.

ఆంధ్రలోని బ్లాకులకు కేంద్రమిచ్చే గ్రాంట్లు

తగ్గే అవకాశమున్నదని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో బ్లాకుల సంఖ్యను తగ్గించేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం వాటికిచ్చే గ్రాంట్లనుకూడా వాటి కనుగుణంగా తగ్గించేస్తుందని తెలుస్తోంది.

ఈ నెల 'ఆంధ్రప్రదేశ్' సంచికలో నెలవారీ లేఖలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయం వ్రాస్తూ, బ్లాకుల ప్రాతిపదికపై ఆర్థిక తేడాయింపులు జరిగినట్లయితే, అట్టి పరిస్థితులలో పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలను అరికట్టలేమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు రావలసిందని, మనం తీసుకున్న ఈ వైఖరిలోని వాస్తవికత కేంద్రం గుర్తింపగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. (పి. పి.)

అమెరికా నౌకాదళ ప్రహారంపై జాంజిబార్ హెచ్చరిక

జాంజిబార్, ఏప్రిల్ 16

విదేశాంగమంత్రి అమరుబిన్ అలీ చేశంలో ఎవరూ ప్రవేశించరాదని జాంజిబార్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మరొక కమిషన్

గృహ సమస్యను దాటవేయడానికి అదే పనిగా కమిషన్లను నియమించుకుంటూ పోవటంలో కేంద్రప్రభుత్వానికి ప్రత్యేక నైపుణ్యం ఉన్నది.

గుత్త పెట్టుబడుల విచారణపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి దాస్ గుప్తా ఆధ్వర్యాన ఏర్పరిచిన తాజా కమిషన్ అందుకొక ఉదాహరణ.

ఈ కమిషన్ దేశంలో గుత్తపెట్టుబడుల పెరుగుదలను గురించి, సంపద కేంద్రీకరణను గురించి విచారించి, 1965 అక్టోబరు 3 నాటికి అనగా, సుమారు 14½ సంవత్సరాలకు తన నివేదికను అందజేస్తుందట!

సంపద కేంద్రీకరణ ఎలా ఉన్నదో ప్రభుత్వానికి తెలియనే తెలియదా?

మహలనోబిస్ కమిషన్ ఈ విషయమై సమగ్ర విచారణ జరిపింది. ఆ కమిషన్ నివేదిక మొదటి భాగం మాత్రమే ప్రభుత్వానికి అందింది. దానినైనా ప్రభుత్వం అధికారపూర్వకంగా విడుదల చేయలేదు.

ఐనా అనధికారంగా వెలువడిన సమాచారాన్ననుసరించి, కొద్దిమంది గుత్త పెట్టుబడిదారుల చేతులలో జాతీయదాయంలో హెచ్చుభాగం కేంద్రీకృతమై ఉన్నదని స్పష్టమౌతూ ఉన్నది

కాగా కాలయాపనకు కాకపోతే ప్రభుత్వం నేడు మరొక కమిషన్‌ను ఏర్పాటు చేయటం దేనికి.

దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యం హెచ్చుతున్నదని, ఈ ధోరణులను అదుపులో పెట్టాలని దేశంలోని ప్రజాతంత్రవాదులందరూ ఆందోళనచేస్తున్నారు. భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ చర్చల లోనూ ఈ కోర్కె వ్యక్తమైంది. కనుక బ్యాంకుల జాతీయీకరణ, ధాన్యం, బోకు వ్యాపారాన్ని జాతీయం చేయటం వంటి సత్వర చర్యలవసరమని ప్రజాతంత్రవాదులు కోరుతున్నారు.

భువనేశ్వర్ మహాసభ తీర్మానాలు ఎంతవరకు అమలు జరిగాయో విచారించేందుకు కామరాజ్ నియమించిన ఉపసంఘం ఇంతవరకూ తన నివేదికను విడుదల చేయలేదు. బ్యాంకులను జాతీయం చేయాలని, కూడదని ఈ ఉపసంఘంలో కేంద్ర మంత్రులే వాదోపవాదాలు జరుపుకుంటున్నట్లు వింటున్నాము.

సరిగ్గా ఈ సమయంలో ఈ కొత్త కమిషన్‌ను ఆర్థికమంత్రి కృష్ణమాచారి నియమించాడంటే, బ్యాంకుల జాతీయంవంటి తక్షణ సమస్యను నిరవధికంగా వాయిదా వేసేందుకు చేస్తున్న ప్రయత్నమే నని ఎంచవలసి వుంటుంది.

"ఆహార ధాన్యాల ధరలు రైతుకు గిట్టుబాటుగా లేవు"

ప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదార్ల రైసుమిల్లర్ల మహాసభలో శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగం

విజయవాడ, ఏప్రిల్ 17

ధాన్యం ధరలు పెరిగినమాట నిజమేనని. అయితే రైతుకు ఇంకా అది గిట్టుబాటు ధరగాలేదని, పెరిగిన ధర కూడ రైతులాభాన్ని చేహార్చులేకపోయిందని ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నాడు.

ప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదారుల రైసుమిల్లర్ల మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది. వివిధ ప్రాంతాలనుండి దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభకు శ్రీ వడ్డే శోభనాద్రి అధ్యక్షత వహించారు.

ఈ మహాసభ ప్రారంభోపన్యాసంచేస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా అన్నాడు.

తిండిగింజల ప్రస్తుత పరిస్థితి అసమంగా తయారయింది. ఇది చాల జటిలసమస్య. మొత్తంగాచూస్తే ధాన్యం తోకవ్యాపారస్తుడు చేతి, రైసుమిల్లర్ చేతి, రైతులే రైసుమిల్లర్లుగా వ్యవహరిస్తున్నారు. వీరిపట్ల వ్యవహరించే విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తారతమ్యాలు ఉన్నాయి. ధాన్యం ధర కొంతవరకు పెరిగింది అయితే రైతులు పెద్దగా లాభం పొందలేదు. ధాన్యాన్ని ఉత్పత్తి చేసేందుకు అయ్యే ఖర్చు తూచ విపరీతంగా పెరిగింది.

అందుచేత పెరిగిన ధరలను ఉత్పత్తి ఖర్చుతో పోలిస్తే రైతులకు ఎంతవరకు ఇది గిట్టుబాటయ్యే ధరో తేలగలదు. కాని ప్రభుత్వం దీని గురించి పట్టించుకోవటం లేదు. అందుచేత రైతులకు బలిష్టమైన సంఘం వుండాలి. ప్రభుత్వానికి మహజర్లు సమర్పించోజులు పోయాయి. ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసి, దర్నాలు జరిపే రోజులు వచ్చాయి.

ఈ సంఘం పెరిగిన ధాన్యధరను, ఉత్పత్తి ఖర్చులను నివారించే విధంగా పోర్కొనటం ద్వారా ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలి. రైతు అందలేని ప్రభుత్వం ఏదీ నిలవలేదు. రైతుల మీదనే ప్రభుత్వం ఆధారపడవలసి ఉంది.

కేసు సహకార వ్యవసాయానికి వ్యతిరేకి అని కొందరు అంటున్నారు. దానికి నా తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాను. రైతును ప్రోత్సహించే ప్రతి విధానాన్ని నేను బలపరుస్తాను. అయితే దానిని యాంత్రికంగా, యదాతథంగా అమలుజరప రూడదు. రైతు వ్యక్తిగా మోయలేని, భరించలేనివాటిని సహకార ప్రాతిపదికగా వ్యవసాయంలో ఉపయోగించే విధానానికి నేను అనుకూలుడనే. విద్యుచ్ఛక్తిని సహకార సంస్థలకు అప్పజెప్పవలసినదిగా నేను కోరుతున్నాను. అదేవిధంగా రాజకీయ ఉద్దేశాలు లేనివతంలో, నిజంగా లభపడదని భావించే టట్టయితే విద్యుత్ మిల్లులు జాతీయకరణ కూడ నేను వ్యతిరేకి కాదు. ఈ జాతీయకరణ విషయంలో తొందర పడవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రయోగాత్మకంగా మూడు పనిన మిల్లులను ప్రభుత్వం నిర్వహించి జాతీయకరణ విశ్లేషణే చాటినట్టయితే అప్పుడు జాతీయకరణను అమలు పరచవచ్చు" అని శ్రీ తిమ్మారెడ్డి అన్నాడు.

అంతకు ముందు మహాసభ అభ్యర్థనసంఘ అధ్యక్షుడు శ్రీ పొట్టూరి గోపాలకృష్ణయ్య తన స్వాగతోపన్యాసంలో ఇలా అన్నాడు:

అన్నమో రామచంద్రా అని అలమటించే అన్నార్తులకు అన్నదానం చేస్తున్న రైతుల స్థితి మెరుగుపడకపోగా, నానాటికీ తీసికట్టుగా తయారౌతుంటే మిక్కిలి విచారకరం. రైతు కృషిని తగిన రీతులలో సహకరించి, ప్రభుత్వం గుర్తించలేదని చెప్పవలసి వస్తుందుకు మిక్కిలి విచారిస్తున్నాము.

ధాన్యోత్పత్తిదారునకు వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినవి. శిస్తులు పెరిగినవి, కుటుంబ ఖర్చులు పెరిగినవి అందుచే నేడు తన ఉత్పత్తికి వస్తున్న ధర చాలుట లేదు. కనుకనే ధాన్యోత్పత్తిదారుల సంఘాలు, తదితర రైతు వ్యవస్థలు ధాన్యమునకు గిట్టేంపుధర కావాలని ఆందోళన చేస్తున్నవి. రైసుమిల్లర్లుకూడా రైతుల ఈకోర్కెను బలపరుస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి అమలులో పెట్టిన విద్యాం నేకరణ, ధరలను పెంచవలసిన మిల్లర్లు పాగించిన ఆందోళనలో రైతు సందించిన ధాన్యమునకు ఆదనపుధర పూడాలను వాదన ఇమిడియున్నది. ఏలనగా, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన పాత నేకరణ ధరకు రైసుమిల్లర్లు రైతుల నుండి ధాన్యం కొనుట ప్రారంభిస్తే బస్తా రు. 21-50 మించి ఏ స్థితిలోను పుండదు. (కాని ఆచరణలో ఈ సంవత్సరం మార్చిళ్ళ కాలంలోకూడ అంతకు మించిన ధరనే మిల్లర్లు రైతులకు చెల్లించారు.) నేకరణ ధరను ఎంత పెంచితే ధాన్యమును అంతవరకు హెచ్చించిన రేట్లతో కొనవచ్చును. మనరాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం. అందుచే సుమారు 8500 వరకు రైసు మిల్లులు మన రాష్ట్రంలో వున్నవి. ఈ రైస్ మిల్లులన్నీ మన రాష్ట్రంలో వండిన పండ్లపై ఆధారపడి పనిచేయవలసినదే. ధాన్యోత్పత్తి బాగా పెరిగిన సంవత్సరం రైస్ మిల్లులకు చేతినిండా ఎని పుంటుంది. పంట దెబ్బతిని న సంవత్సరం మిల్లులు మూతపడుకొనవలసిందే. అ రకంగా ధాన్యోత్పత్తిదారులకు రైస్ మిల్లర్లకు అవినాభావ సంబంధమున్నది. ధాన్యోత్పత్తి దారుని క్షేమమే మిల్లరు క్షేమం. అంతే కాకుండా, మన రాష్ట్రంలోని రైస్ మిల్లర్లలో బాలాభాగంవ్యవసాయ దారులే. సూటికి 90 మంది వరకు ఇందో అంతో భూమి కలిగిన వారే. కనుక రైతులు వేరు-మిల్లర్లు వేరు,వారి ప్రయోజనాలు వేరు – వీరి ప్రయోజనాలు వేరు అనే భావనకు ఇపుడు ఎంతమాత్రం తావులేదు.

బియ్యం వ్యాపారం

ఆంధ్రదేశంలో ఒక ప్రముఖ పరిశ్రమదైన రైస్ పరిశ్రమ ఎదుగు బొదుగు లేకుండా పుండిపోయింది. ఈ ప్రముఖ పరిశ్రమ విషయంలో నేటివరకు కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని తగినశ్రద్ధ తీసుకోలేదు. ఈ పరిశ్రమ విషయమే తగిన పరిశోధనలు జరుగలేదు. ఈ పరిశ్రమను ప్రభుత్వం నుంచి ఏలాంటి ప్రోత్సాహం అందలేదు. పైపెచ్చు అప్పుడప్పుడు ఇబ్బందులు మాత్రం కుగుపుమన్నవి. ఈ పరిశ్రమ మనరాష్ట్రంలో కేవలం మధ్యరకం ప్రజారీకం చేసుకలో మాత్రమే ఉన్నది. దీంట్లో చెప్పుకుడివారులంటూ దేనీలేదు. ఒక్కొమిల్లులో సుమారుసుంది 10 వరకు కార్మికులుగా పుండుపూడుట అతిసహజమైనవిషయం.

1963 వ సంవత్సరం మధ్యకాలంలోనూ, 64 సంవత్సరంలోనూ ఆంధ్రలో బియ్యం నేకరణ జరుగుతుందని విన్పించినది. 1963 సెప్టెంబరు, అక్టోబరు మాసములలో మన రాష్ట్రి అహారశాఖామాత్యులు శ్రీ ఎ. బలరామిరెడ్డిగారు అనేక పర్యాయములు శాసనసభ (మిగతా 6 వ పేజీలో)

సుస్లోవ్ నివేదిక

జాతీయవిముక్తి ఉద్యమాలకు ఆచరణలో హానికలిగిస్తున్న చైనానాయకుల పిడివాదం

జాతి ద్వేషాన్ని సైతం రెచ్చగొడుతున్నారని ఖండన

పోరాటరూపాలపట్ల పిడివాద వైఖరిద్వారానూ, ప్రపంచ కార్మికోద్యమంనుండి జాతీయ విముక్తి ఉద్యమాలను వేరుచేయటం ద్వారానూ, జాతి ద్వేషాలను రెచ్చగొట్టటంద్వారానూ చైనా నాయకత్వం ఆచరణలో జాతీయవిముక్తి ఉద్యమాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నదని సుస్లోవ్ తన నివేదికలో తెలియజేశారు.

పెట్టుబడిదారీ దేశాల నుంచి పెకింగుకు తరలి వస్తున్నంత మంది వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, రాజ్యాంగవేత్తలు ఇనివరకు ఎన్నడూ రాలేదు. చైనా నాయకులు వారితో మాట్లాడుతున్నారు. వాణిజ్యం, రుణాలు, కాన్సులు-పాంకేతిక సహాయము గురించి, వివరము రాజకీయ విషయాలమీద కూడా ఒప్పందాలు చేసుకొంటున్నారు.

అల్లా చేసుకొంటున్నారని చైనాపార్టీ నాయకుల్ని తప్పు పడతామా తప్పుపట్టం. శాంతియుత సహజీవన విధానంలోని అసలు లక్షణం అంతరిక లక్షణం అదే. ఎలానైనా చివరకు సోషలిస్టు దేశాల్ని బూర్జువా రాజ్యాలలోని ప్రజలందరిలో, ఒక్క మిత్రులతోనే కాదు- సామ్రాజ్యవాద పాలక మతాలతో కూడా పరిచయాలు పెట్టుకోవలసివుంటుంది, కాని, వచ్చిందేమిటంటే చైనా నాయకులు అలాంటి పని తాము చేసినప్పుడు అది నిజమైన "విప్లవ కారుల" విధానం అంటారు, అదే పని ఇతర సోషలిస్టు దేశాలు చేసినప్పుడు "రివిజనిజం" అనీ, "ద్రోహ" మనీ నిందిస్తారు.

కాని, శాంతిని వాంఛిస్తున్న మన విదేశాంగ విధానాన్ని అవ్రతిష్ఠపాల్జేయాలని చేసే ప్రయత్నాలు విఫలం కాక తప్పదు. ప్రపంచ వ్యాప్త అణు యుద్ధం రాకుండా చేయడానికి మన పార్టీ పోరాటం సాగిస్తుంది. సుస్థిరశాంతిని సాధించేటందుకూ, విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం కొనసాగాలనే లెనినిస్టు సూత్రాన్ని పట్టుదలతో అనుసరించే ఉదయమా కృషి చేస్తుంది. మన శాంతి విధానాన్ని ప్రపంచ ప్రజలలో అత్యధికభాగం ఆమోదించిందని లెనిన్ చెప్పాడు. శాంతి సోషలిజానికి పుట్టినిల్లుగా అవుతుంది. అన్ని ఖండాలలోనూ, అన్ని దేశాలలోనూ వున్న క్రమజీవి ప్రజలు శాంతిని కోరుతున్నారు. శాంతి కేతనాన్ని రక్షిస్తున్నదిగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రభావితి గడించడం సమంచితమే. ఆ కేతనం యొక్క అదిశక్తి విశ్వాసాలను కలిగే వుంటుంది.

మాస్కో సహమేళాలలో సోదర పార్టీలు ప్రకటించినట్లు, జాతీయ స్వాతంత్ర్యం, సోషలిజం, శాంతి సాధనకై కార్యక్రమాన్ని రూపొందించాయి. ఇటీవలి పరిణామాలు ఆ కార్యక్రమం, శ్రామిక వర్గం యొక్క తక్షణ, దీర్ఘకాలిక గమ్యాలకు అనుగుణంగానే వున్నదనీ, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపించగలదనీ నిరూపించాయి.

ప్రజాపోరాటాలకు ఇబ్బంది కల్గించే ధోరణి

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ప్రారంభించిన సిద్ధాంత చర్చ, అంతకన్న ముఖ్యంగా దానినుసరిస్తున్న కార్యక్రమము ప్రపంచ విప్లవ పరిణామానికి తోడ్పడేందుకు ఇదులు శాంతికోసమూ, సామాజికాభివృద్ధికోసమూ తహతహలాడుతున్న ప్రజల చిరకాల వాంఛలకు నెరవేరడంలో అడనవు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

శాంతి పోరాటాన్ని, విభిన్న సామాజిక వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం కోసం జరిపే పోరాటాన్ని పెట్టుబడిదారీ దేశాలలో శ్రామిక వర్గం సాగించే విప్లవాత్మకవర్గ పోరాటానికి, ప్రకాసీకం సాగించే జాతీయ విముక్తి పోరాటానికి పోటీ పెట్టడం అర్థశూన్యం. శాంతికోసం పోరాడాలా విప్లవ పోరాటం సాగించాలా అన్న సందేహం హర్మిస్టు – లెనినిస్టులకెప్పుడూ కలగదు. అవి రెండూ పరస్పర సంబంధం గలవి. సర్వవసానం ఆలోచిస్తే సామ్రాజ్యవాదానికి ఎదురుతెన్నుగా నడిచేవీనను,సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, వారు కల్పించే మానవయుద్ధాలకువ్యతిరేకంగాపూపలసదేశాల్లో సామ్రాజ్యవాదులు సాగించే దురాక్రమణ దమ్యలకు వ్యతిరేకంగానూ, ఇతర దేశాలలో సామ్రాజ్యవాదులు స్థాపించిన సైనిక స్థావరాలకు వ్యతిరేకంగానూ, ఆయుధాల పోటీ, మొదలైన వానికి వ్యతిరేకంగానూ ప్రజలు జరిపే పోరాట రూపాలలో శాంతికోసం జరిపే పోరాటం ఒక ప్రధాన రూపమే. ఇది శ్రామిక వర్గయొక్క శ్రామిక ప్రజలయొక్క ప్రధాన ప్రయోజనాలను తెలుపదా?

శాంతి సోషలిజానికి నిజమైన మిత్రుడని మనం ఎదుగుదుం. శాంతియుత సహజీవనం వలన ఏర్పడిన పరిస్థితులు జాతీయ విముక్తి ఉద్యమమూ, పెట్టుబడిదారీ దేశాలలోని శ్రామికవర్గయొక్క విప్లవపోరాటాలూ వృద్ధి పొందడానికి అనుకూల్యం కలిగించాయి.

ఇటీవల శ్రామికవర్గోద్యమం అసంతంగా వృద్ధిపొందింది. అనేకదేశాలలో ప్రజాతంత్ర హక్కులకోసమూ, సామాజిక హక్కుల కోసమూ శ్రామికవర్గం సాగిస్తున్న పోరాటం శాంతికోసం సైనికతత్వానికి వ్యతిరేకంగా నడుస్తున్న పోరాటంతో పెనవడివుందని మన అనుభవం. సైనికతత్వానికి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో శ్రామికవర్గయొక్క ఆర్థిక కార్యక్రమాలకు ఒక విధమైన రాజకీయపురంగు లభిస్తుంది. పరోక్షప్రపంచయుద్ధ ప్రమాదాన్నితప్పించేటందుకై శ్రామికవర్గమూ, శ్రామిక ప్రజలూ చేసే ప్రయత్నాలు ప్రజలకు అంతర్జాతీయ సమైక్యతా భావాన్ని నేర్పుతాయి. ఏమంటే ఇనివరకటి కాలంకాదు ఈకాలం శాంతికోసం జరిపే పోరాటం ప్రధానంగా అంతర్జాతీయ పోరాటం.

ఉదాహరణకి పశ్చిమజర్మనీలోని చేరాలలోనూ కృషిచేయడం అంటే ఏమిటి? ప్రతీకారదర్శకులు తలపెడుతున్న పెద్ద గుత్త సంస్థలను, శ్రామిక ప్రజల ప్రధాన హక్కుల మీదా, రాజకీయ స్వాతంత్ర్యాలమీదా ఆ సంస్థలు సాగించే దాడులనూ వ్యతిరేకించడమన్న మాట. ఈ పోరాటంలో పాల్గొంటే శ్రామికవర్గం విస్తృత ప్రజాతంత్రోద్యమంలో జరుగుతుంది. సోషలిజానికి హక్కు – తియుతం – జరుగుతుంది అనేది అదీ దేశం యొక్క నిర్దిష్ట చారిత్రక పరిస్థితుల్ని బట్టి వుంటుంది. పెట్టుబడిదారీ దేశాలలోని సోదర పార్టీలు అన్నీ విప్లవ పోరాట రూపాలలోనూ, పంథాలలోను నిర్దిష్టహస్తులయి వుండాలనీ, ఒక పోరాట రూపంలోంచి మరో రూపానికి అతి వేగంగా,అనుకోనివిధంగా హెచ్చుకొనేటందుకు సిద్ధంగా వుండగలగాలనీ, ఆనాటి పరిస్థితులను బట్టి ఆహార్యునుపయోగించుకోగలగాలనీలెనిన్ చేసిన వ్రబోధాన్ని తప్పకుండా అనుసరిస్తున్నారు. ఎత్తుగడల విషయంలో సోదరపార్టీలు స్వజనాత్మకంగా వ్యవహరించుకోవాలనే ఈ విషయాన్ని చైనానాయకులు వ్యతిరేకిస్తున్నారు. వారి దేశాలలో విప్లవము ఎప్పుడు తేవాలో ఎల్లా తేవాలో పెకింగునుంచి ఆదేశించడానికి చూస్తున్నారు. అయితే ఈ"ఆదేశాలను"హర్మిస్టు-లెనినిస్టులు వీలగ్రీవంగా నిరాకరిస్తున్నారు. తప్పేముంది?

మనపార్టీ ఎన్నడూ శ్రామికవర్గ అంతర్జాతీయత వదలంనుంచి జరగలేదు. మనం ఎంతో భక్తిశ్రద్ధలతో మారుకొనే శ్రామికవర్గ అంతర్జాతీయతాకేతనానికి అబద్ధాలూ, నిందలూ అంటను. శ్రామికవర్గంతోను, పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించి తమ సమాజాన్ని సోషలిస్టు పద్ధతులపై నిర్మించదలచుకొన్న పెట్టుబడిదారీ దేశాల శ్రామిక(ప్రజలతోనూ తన స్నేహాన్ని బలపరచుకొనేందుకు మన పార్టీ అవిశ్రాంతంగా కృషి సాగిస్తూంది. మనకీమార్గం చూపినది, లెనిన్; దానిని పట్టుదలతో మనం అనుసరిద్దాం.

3

జాతీయవిముక్తి ఉద్యమాన్ని అంతర్జాతీయ కార్మిక వర్గం నుండి విడదీసే చైనా పార్టీ నాయకులవిధానం

జాతీయ విముక్తి ఉద్యమాన్ని స్వప్రయోజనాలకు వాడుకోవడం మీద చైనా నాయకులు ప్రత్యేకంగా ఆశలు పెట్టుకున్నారు.

సమస్త మానవజాతి యొక్క సాంఘిక పురోగతికి సంబంధించిన ఒక ముఖ్యసమస్య సామ్రాజ్యవాదంయొక్క వలసవ్యవస్థ పతనమూ, సూర్యస్వతంత్రదేశాల కర్తవ్యాలూ, వాటిభవితవ్యమూ. జాతీయవిముక్తి ఉద్యమాలను అరికట్టడానికి, సూర్యస్వతంత్ర దేశాలను నయావలసవిధానపువలలోనికి లోబరచడానికీ, సామ్రాజ్యవాదమూ, అంతరంగిక ప్రతివిప్లవకారులు ప్రయత్నిస్తున్నాయి. సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యం కొరకూ, పెట్టుబడిదారీ విధానేతర అభివృద్ధి పథంలోకి పరిణమించడానికీ అభ్యుదయ ప్రజాతంత్రశక్తులు పోరాడుతున్నాయి. ఈ పోరాట పథితం మీద దేశకోటాను కోట్ల ప్రజల చారిత్రక భవితవ్యం ఆధారపడివుంది.

అంతర్జాతీయ సమావేశాలలో కమ్యూనిస్టు పార్టీలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోని అమేయ అనుభవాన్ని సారాంశీకరించి, సంపూర్ణ జాతీయ సామాజిక విమోచనకొరకు ఆసియా, ఆఫ్రికా, దక్షిణఅమెరికా ప్రజల పోరాటాలను పెంపొందించడానికి ఒక సృష్టమైన కార్యక్రమాన్ని ప్రతిపాదించినాయి.

ఈ మార్క్సిస్టు లెనినిస్టు కార్యక్రమాన్ని చైనా నాయకులు తమ ప్రత్యేక విధానంతో యెక్కిరించినీ, ఆసియా,ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజల విజయాలకు ప్రమాదం కలిగించి జాతీయ విముక్తి ఉద్యమాన్ని విప్లవకర మహంలోకి త్రోసే సూత్రాలను ఆ ఉద్యమంమీద దుద్దాలని ప్రయత్నిస్తున్నారు.

ఆఫ్రికా,ఆసియా,లాటిన్ అమెరికా దేశాల పరిస్థితులలోని ఆనంత వైవిధ్యాన్ని నిర్లక్ష్యం చేయడం చైనానాయకుల సహజలక్షణం.

వైవిధ్యాన్ని గుర్తించ నిరాకరించటం

సాంఘిక ఆర్థిక అభివృద్ధిలోనూ, రాజకీయ అభివృద్ధిలోనూ యీ దేశాలు భిన్న స్థాయిలలో వుండడం అందరికీ తెలుసు. ఒకబ్బంధం దేశాలు యిప్పటికే సోషలిస్టు మార్గం అవలంబించినాయి. మరొక బృందంరాజకీయ స్వాతంత్ర్యం సంపాదించుకొని సమూలమైన సాంఘిక సంస్కరణలకు ఉపక్రమించినాయి. జాతీయ బూర్జువా వర్గం అధికారంలోకి వచ్చిన మరొక బృందం దేశాలు మొత్తంమీద సామ్రాజ్యవాద వ్యతిరేక పోరణి అవలంబించినాయి. పేరుకు మాత్రం స్వాతంత్ర్యం పొంది నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందడంలో విఫలమైన దేశాలుకూడా వున్నాయి. ఆ దేశాలలో కీలు బొమ్మ ప్రభుత్వాలైన వున్నాయి. లేదా అవి సామ్రాజ్యవాద కూటాలలోనైనా చేరాయి. వివరన వలన ప్రభుత్వాలు వున్న దేశాలు వున్నాయి. ఈ దేశాల ప్రజలు స్వాతంత్ర్యం కొరకు వీరోచిత పోరాటం చేస్తున్నారు.

ఈ దేశాల బృందాలలో ప్రతియొక్క దానిలోనూ ప్రజలకు భిన్న కర్తవ్యాలు ఎదురౌతాయని మార్క్సిస్టు-లెనినిస్టులకు బాగా తెలుసు కాని, కమ్యూనిస్టుపార్టీలమీదా, సమస్త అభ్యుదయ శక్తుల మీదా ఏక రూప ప్రామాణిక సమానాలూ వర్తమాన గల పోరాటాన్ని బట్టి దానికి చైనా నాయకులు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుత దశలో జాతీయ విముక్తి ఉద్యమ ప్రధాన కర్తవ్యం అనే వాళ్ళ వాదాన్ని బట్టి యిది చూరీ స్పష్టంగా తెలుస్తున్నది.

పూర్వం వలసలుగా వుండి యిప్పుడు సామ్రాజ్య వాదుల రాజకీయ పరిపాలన అంతమైనదేశాలలో-యీ దేశాలే ఇప్పుడుపెకింగులోనే వున్నాయి-ప్రధాన కర్తవ్యం పొందిన స్వాతంత్ర్యాన్ని పటిష్ఠం చేసుకోవడం, తమ ఆర్థిక వ్యవస్థలోని వలస ఆచారాలను తొలగించి దానిని త్వరితగమనంతో అభివృద్ధి చేసుకోవడం, ఆర్థిక సార్వభౌమత్వం సాధించడం, సాంఘిక ఆర్థిక పురోగమన పథం అనుసరించడం, అని హర్మిస్టు లెనినిస్టులు భావిస్తారు. విదేశీ గుత్తసంస్థలను పారదోలడం, రైతులకు లాభకరంగాభూసంస్కరణలు చేయడం, జాతీయపరిశ్రమలను ప్రధానంగా ప్రభుత్వ రంగం నెలకొల్పడం ద్వారా పెంపొందించడం, సాంఘిక రాజకీయ జీవితాన్ని ప్రజాతంత్రీకరణం చేయడం, యివి ప్రాథమిక సాధారణ జాతీయ సమస్యలలో కొన్ని. అనేకదేశాలలో, యీ కర్తవ్యాలు పూర్తి అయ్యేకొద్దీ, పెట్టుబడిదారీ విధానేతర మార్గాలలో అభివృద్ధి కావడానికీ, సోషలిస్టు పథం అవలంబించడానికీ పరిస్థితులు యిప్పటికే ఉత్పన్నమౌతున్నాయి.

మూర్తు స్వతంత్ర దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రధానికి వర్గాలతో తాము జరిపిన ఇండ్యూలలోనూ, అంతర్జాతీయ సమావేశాలలో తాము చేసే ప్రకటనలలోనూ చైనా ప్రతినిధులు దేన్ని గురించీ మాట్లాడరు-ఆదేశాలలో సాయుధ పోరాటం చేయవలసిన అవసరం గురించి తప్ప. ఉదాహరణకు హోంస్టాన్‌లో జరిగిన ప్రపంచ శాంతి సంఘ సమావేశంలో, చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు లియూ నింగ్‌యీ, "సాయుధ పోరాట మార్గమే దళితజాతులు సంపూర్ణ విమోచన మార్గం" అని వక్కాణించారు.

వలసవాదులకు వ్యతిరేకంగా, నియంతృత్వ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, జరిగే సాయుధ తిరుగుబాట్లను మార్క్సిస్టు లెనినిస్టులు యెల్లప్పుడూ బలపరిచినారు. కాని, వాస్తవ పరిస్థితులతో సంబంధంలేకుండా పిడివాద సూత్రాలతో యేదో ఒక పోరాటరూపం ఆధారంగా తయారు చేసిన ప్రామాణిక యెత్తుగడలకు వాళ్ళెల్లప్పుడూ వ్యతిరేకమే. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని అత్యధిక దేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలను అనుసరించే ప్రభుత్వాలు అధికారంలోవున్న ఈనాడు అటువంటి ఎత్తుగడలు ప్రత్యేకించి నష్టకరం. ఈ పరిస్థితులలో సాయుధ పోరాట నినాదాన్ని సార్వత్రిక పద్ధతిగా ప్రతిపాదించడం రెండు విధాల నష్టకరం-జాతీయవిముక్తిశక్తుల ధోరణి పరిపక్వతం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నుండి ఆ శక్తుల దృష్టిని పక్కకు మళ్ళించడం అనే రెండు విధాలు.

ఎన్నిచెప్పినా అల్జీరియా, ఘనా, మాలి మొదలైన దేశాల శ్రామిక ప్రజలు సాయుధ తిరుగుబాటు చేయవలసిన కర్తవ్యాన్ని యెదుర్కొన్నారనడం అర్థరహితం. ఈ దేశాల ప్రదర్శనలు కూలదోయాలని ఉద్దేశించే ప్రతివిప్లవశక్తులకు తోర్పడమని చెప్పడమే ఆ మాటకు అర్థం. ఉదాహరణకు ఇండోనీషియా, సింహళం వంటి దేశాలలో ఆ భావాన్ని అవరణలో పెట్టడానికి ప్రయత్నిస్తే హానికలుగుతుందేగాని మరేమైనా కలుగుతుందా?

పోరాటరూపాలపట్ల పిడివాద వైఖరి

అన్నిచోట్లా సాయుధ పోరాటాలు జరగాలని చైనా నాయకులు చేసే "వాక్సమాధ" సిపారసులు, సూర్తు స్వతంత్ర దేశాలలోని కమ్యూనిస్టు శక్తులనూ సమస్త ప్రజాతంత్ర శక్తులనూ దుందుడుకు మార్గంలోకి తోయడానికి ప్రయత్నంతప్ప మరేమీకాదు. వాస్తవపరిస్థితిని అసలు పరిగణించకుండా యీ సిపారసులను గుడ్డిగా అనుసరించేవాళ్లు యేకాలైనా నిష్ఫలమైన త్యాగాలు చేసి తమ దేశాలలో పాంపిరి పురోగతిని పెంపొందించడానికి బదులు అరికడతారని అనుభవం తెలుపుతున్నది.

విముక్త దేశాల చారిత్రకాభివృద్ధియొక్క భవితవ్య సమస్యమీద చైనా నాయకులు, విముక్తదేశాలలో పెట్టుబడిదారీ విధానేతర అభివృద్ధికి అవకాశాలున్నాయని చెప్పిన లెనిన్ సిద్ధాంతరహంటి కమ్యూనిస్టు ఉద్యమ ప్రధాన సూత్రాలను వ్యతిరేకిస్తారు.

పెట్టుబడిదారీ విధానేతర పథాన్ని "అర్థం లేని మాటలు" అని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి టెంగ్‌హ్సియావో పింగ్, 1963 జూలైలో మాస్కోలో జరిగిన ద్విపక్ష సమావేశంలో నిస్సంకోచంగా చెప్పినాడు. కాని, ఈ నిదానం లెనిన్ ప్రవచించినదీ, పూర్వం వలస ప్రజలుగావున్న అనేక జాతులు అనుభవించి దీన్ని ధృవపరిచిందనీ ప్రతి కమ్యూనిస్టుకూ తెలుసు.

ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజలలో పెట్టుబడిదారీ విధానేతర పథం అనే భావం బలపడుతూ వుంది. అనేక జాతులు యీ ఆచరణను పిలువగా తయారయింది, సోషలిజంయొక్క ప్రవక్తమైన విజయం ఇది. ప్రజల దృష్టిలో పెట్టుబడిదారీ విధానం అప్రతిష్ఠపాలైంది. సూర్తు స్వతంత్ర దేశాలలో సోషలిస్టుభావాల ఆకర్షణ యెంత బలంగా వుందంటే అనేక దేశాలలోని అభివృద్ధి చెందిన శక్తులూ జాతీయ నాయకులూ సోషలిస్టుమార్గం అవలంబించాలని వాదిస్తున్నారు. సోషలిస్టుదేశాల సహాయమూ మూడో మార్క్సిస్టు లెనినిస్టుపార్టీల సహాయమూ తమకు వుంటుందని సహేతుకంగానే పరిగణించి సోషలిస్టు మార్గంలో ముందడుగువేస్తున్నారుకూడా.

సాయుధపోరాటం గురించి "చామవాద" పదజాలంతప్ప, సూర్తు స్వతంత్రదేశాల ప్రజలు సుఖతరజీవిష్యత్తుకొరకు యే పద్ధతులలో పోరాటం చేయవలసినదీ చైనానాయకులు చెప్పగలిగింది యేమీలేదు. పూర్వవలస దేశాలలోని అభ్యుదయ శక్తులు సోషలిజం కొరకుచేసేపోరాటానికి సహాయపడే భావాలేవీ చైనావాళ్ళ

ఉపాధ్యాయులు తమ ఉపాధి కొరకు ఉద్యమిస్తేనే....

ఏ ప్రయోజనమైనా కలుగగలదని తిరుపతిసభలో శ్రీరామమూర్తి, శ్రీరామకృష్ణయ్యగార్ల ప్రసంగం

తిరుపతి, ఏప్రిల్ 15

ఉపాధ్యాయులు తమకు న్యాయంగా రావలసిన దానికొరకు ఉద్యమిస్తేనే ఏకించిత్ప్రయోజనమైనా కలుగగలదని శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగార్లు తిరుపతి సభలో ఉపాధ్యాయుల నుద్బోధించారు.

తిరుపతి ప్రాంతీయ పుపాధ్యాయుల సమావేశం ఏప్రిల్ 13 న శ్రీ వెంకటేశ్వర హయ్యర్ సెకండరీ పాఠశాలలో జరిగింది. శ్రీ నారాయణరావు అధ్యక్షత వహించారు.

సమావేశమునకు ప్రాథమికోపాధ్యాయులనుంచి విశ్వ విద్యాలయ పుపాధ్యాయులవరకు అందరూ అధిక సంఖ్యలో హాజరయ్యారు.

శ్రీ వెంకటేశ్వర అప్పర్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ సి. సచ్చిదానందం సభికులకు, శాసనమండలి సభ్యులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ శ్రీరామమూర్తిగార్లను పరిచయం చేశారు.

శ్రీ శ్రీరామమూర్తి క్రిందివిధంగా పుపన్యసించారు:

"ఉపాధ్యాయులకు సంఘాలు నేటి ప్రజాస్వామ్యయుగములో చాల అవసరం. పలుకుబడివున్న వ్యక్తులే అన్నిసనులు చేయగల రమకొనడం మనకన్న ప్రజాస్వామ్య వ్యవస్థలో మనకు నష్టం లేకపోవడాన్ని తెలియజేస్తుంది. 21 శాతం సంతకం చేయగల ప్రజలే వున్న ఆంధ్రప్రదేశములో చైతన్య వంతులైన మన బాధ్యత హెచ్చుగా వున్నది. పుపాధ్యాయ సంఘంలో చేరడానికి ఏ ఒక్క పుపాధ్యాయుడు జంకవలసిన అగత్యం లేదు. రాజ్యాంగము మనకు సంఘహక్కు కలిగించింది. మన సంఘం ద్వారా ఆంధ్రలోవున్న 180000 ఉపాధ్యాయుల జీవిత పరిస్థితులను బాగుపరచడమని, తద్వారా విద్యాభివృద్ధికి దోహదమిమ్మని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము. శాసనసభ స్పీకర్లు, కౌన్సిల్ చైర్మన్‌లు సహితం సంఘాలు పెట్టుకుని వారి సమస్యలు పరిష్కరించుకుంటున్నప్పుడు ఉపాధ్యాయులు సంఘాలుస్థాపించుకోవలంటే తప్పేమున్నది?

పుపాధ్యాయుల పరిస్థితులు బాగుపరచి, కనీసం వారికి తృప్తికరమైన గుడ్డా, భోజనపదుపాయాలైనా చేసి చదువులు చెప్పమంటే మనళ్ళాంతితో విద్యార్థులకు విద్య చెప్పగలరు. మన ప్రభుత్వంలో పుపాధ్యాయులు కనీస అవసరాలకే నోచుకోవటములేదు. రాష్ట్రంలో వున్న సుమారు 250 ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల పుపాధ్యాయులకు యీ మధ్య ఆరు నెలలు జీతాలు బుద్ధక మేనేజర్లు ఏర్పించారు. ఆ సందర్భమున పుపాధ్యాయులు పెళ్ళాం బిడ్డలవద్ద వున్న నగా, నట్రా అమ్మి తినేశారు. అవీ కాక ఎంతోమంది వస్తులతో నానా యిబ్బందుల పాలైనారు. ఇది సహించరాని విషయం. ఈ అక్రమాన్ని నేను, శ్రీ రామకృష్ణయ్యగారు కలసిప్రభుత్వ దృష్టికి తెచ్చే తీర్మానాల ద్వారా మంత్రులకు ఎరుకపరచాం. అప్పుడు ప్రభుత్వం కదిలింది. వారు నిరసనలు తెలుపుట, సమ్మె నోటీసు యిచ్చుట అక్రమమని కొందరు ప్రబుద్ధులు అంటున్నారు. అంత పనికి గత్యంతరం లేక దిగవలసి వచ్చే విధంగా చేస్తున్న ప్రభుత్వ విధానాన్ని వారు గమనించుటలేదు.

సంఘంలో అందరికంటే శాంత స్వభావుడు ఉపాధ్యాయుడు. ఎంత అక్రమముగా ప్రభుత్వంగాని, అధికారులుగాని ప్రవర్తించి వుంటే యీ శక్తిలేని ఉపాధ్యాయులు సమ్మె నోటీసు దాకా వెళతారో ఆలోచించండి. ఉపాధ్యాయులు వారి హక్కులతోపాటు సామాజిక లక్ష్యాలైన జాతి చైతన్యానికి కృషిచేయాలి.

ప్రజాస్వామ్యం పరిఢవిల్లటానికి త్వరత్వరగా అక్షరాస్యత వ్యాపించాలి. దానికి అనుగుణంగా నేటి ప్రభుత్వ వైఖరి లేదు. పుపాధ్యాయులకు కనీసజీతం యిచ్చి తృప్తిపరచి విద్య చెప్పమని చెప్పక పోవటమే కాదు ప్రభుత్వం చేస్తున్న తప్పు: పాఠశాలలకు కనీస అవసరాలుకూడ కలిగించుటలేదు. పైపు వగైరా బోధనలకు కావలసిన వరికరాల సప్లయిదారు పాఠశాలలు జాస్తి మన బడ్జెటునందు ప్రభుత్వం విద్యకు కేటాయించిన మొత్తంచూస్తేనే ప్రభుత్వానికి విద్య ఎడల ఎంత నిర్లక్ష్య వైఖరి వున్నదో అర్థం అవుతుంది. 1963-64 బడ్జెటునందు 19 శాతం విద్యకు కేటాయించారు. మన పొరుగురాష్ట్రం కేరళ 33% కేటాయించింది. అక్షరాస్యతలో మనకన్న ముందున్న రాష్ట్రం కేరళ అనేది మరచి పోరాదు. మన రాష్ట్ర ప్రభుత్వ అశ్రద్ధకు మరొక వుదాహరణ.

ఎస్. ఎస్. ఎల్. సి. దానికి సమానమైన మాట్రిక్ పరీక్షలలో ఆంధ్రలో 60 వేలు విద్యార్థులు కూర్చోగా, మద్రాసురాష్ట్రమున 90 వేలు కూర్చున్నారు. అనగా ఏ పొరుగు రాష్ట్రమైనా విద్య విషయకముగా మనకంటే ఎంతో ముందుంటున్నది. నిష్ణ విద్యాలయ స్థాయిలో గూడ ఆంధ్ర యిలాగే వుంది. కన్సర్ వేటివ్ జంకు పూర్తి నిలయమైన మీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయమున అనేక విద్యార్థి సీట్లు ఖాళీగా వుంటున్నవి.

మూడవ ప్రణాళికా కాలంలో గూడా విద్యకు కేటాయించిన మొత్తం చాల సంతగా వున్నది. ఈ విధానం ప్రకారం ఆంధ్రలో అవిద్య రూపుమాపటం కష్టం. మేధావులను పరిపాలనాయంత్రాంగమున చోటు కల్పించేందుకు పట్టభద్ర నిమోజక వర్గాలు, ఉపాధ్యాయ నిమోజక వర్గాలు రాజ్యాంగమున పొందుపరచారు. నేటి ప్రభుత్వమంత్రులు వీటిని రద్దుచేయాలని చూస్తున్నారు. ఇది ఆలోచన ప్రభుత్వానికి ఎలావచ్చింది? అర్థంకాదు. దీనిని ఎదిరించాల్సి వుంది. శ్రీ చాగ్లా మన పుపాధ్యాయుల హక్కుల మెమోరాండమును బలపరుస్తున్నారు. విజయ పుపాధ్యాయ. విద్యా సమస్యల పరిష్కారమునకు సూచనలు యిచ్చేందుకు శ్రీ భగవంతం కమిటీని వేస్తున్నారు. పైంటిస్టు అయిన శ్రీభగవంతంకమిటీ ఎంతవరకు ఆశించిన పని నెరవేర్చగలదో నాకు అనుమానం వుంది. మేము కౌన్సిల్‌నందు మన సంఘ నిర్ణయాలను ఆకలు జరుపుతున్నాము. మన ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుకోవటముతోపాటు జాతిబొన్నత్యానికి సైంటిఫిక్ విద్యా విధానంఅమలుకు పుపాధ్యాయుల ప్రతినిధులుగా పనిచేస్తున్నాము. మీ అండ, మీ చేయూత ఎంత లభిస్తుంటే అంత జాస్తిగా పుపాధ్యాయ లోకానికి నేను, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య శక్తివంతులేక కృషిచేస్తాము.

తర్వాత శ్రీ సింగరాజు రామకృష్ణయ్య క్రింది విధముగా ఉపన్యసించారు:

"ఉపాధ్యాయులమేగాదు. ఎస్.జి.టి లూ యితర ప్రభుత్వ పుధ్యోగులము జీతాలు పెంచమంటున్నారు. జీతాలు పెంచమనటం, అనగా 1958 లో మనకు వచ్చే వస్తువులు యీనాడు వచ్చునట్లు మన ఆర్థిక పరిస్థితి సరిచేయమని చెబుతున్నాము. పెరిగిన జీవితావసర వస్తువుల ధరలు దృష్టిలోనికి తీసుకుంటే మనం పెంచమనేజీతం మనం అడగకుండా ప్రభుత్వమువారే యివ్వవలసియున్నది. ధరలను స్థిరీకరించమనికూడ మనం అడుగుతున్నాం. ధరలను స్థిరీకరించటం మీ వల్లకాన ప్పుడు తక్కువ ధరలకు వస్తువులు అందించమని అంటున్నాము. శాస్త్రీయమైనజీతాల స్కేళ్ళను ఏర్పరచమని చెబుతున్నాము. అందుకు ఒక హైకోర్టు జడ్జితో కూడిన ఒక కమీషన్‌ను నియమించమని అర్థిస్తున్నాము. ఒక అర్థికవేత్తను కూడ ఆ కమిషన్‌లో వేయవచ్చు. ఏది చెప్పినా ప్రభుత్వం వినిపించుకోవటంలేదు. అందువలన కొన్ని నిర్ణయాలు అనివార్యం అవుతున్నాయి.

ఈ నెల 18వ తేదీన మన కోర్కెల సాధన కొరకు మన పుపాధ్యాయులు బహిరంగ ప్రదర్శనలు చేయాలని మన సంఘం నిర్ణయించింది. తద్వారా ప్రజలదృష్టికి మన కష్టాలను తేలచుకున్నాము. దీనికి ప్రభుత్వము కదలకపోతేగనక సభల ఎదుట సామూహిక ప్రదర్శనలు జరుపదలుచుకున్నాము అప్పటికయినా ఆంధ్రమంత్రివర్గం నిద్రనుండితేలవగలదని ఆశిద్దాం.

ఉపాధ్యాయులను అణగకొట్టేందుకని ప్రవర్తనా నిబంధనలు అంటూ పెట్టారు. న్యాయంగా యిని రాజ్యాంగ సూత్రానికి వ్యతిరేకము. ఈ నిబంధనలు నవరించదగాలి. ఇలాగే రహస్య వైష్ణ వున్నవి. ఇవి పరిదాదుణం. వీటిని తీసివేయవలసి యున్నది

ఈనెలలో పార్లమెంటు ఎదుట 40వేలమంది పుపాధ్యాయులు తమకోర్కెలు ప్రతిధ్వనించేట్లు ప్రదర్శనలు చేయనున్నారు. దానికి మన వంతు పుపాధ్యాయులు కూడ ఢిల్లీకి రమ్మని ఆహ్వానం అందింది. ఆంధ్రమంచి కూడ ప్రతినిధులు వెళ్ళుతారు. నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు జీతం యివ్వడంలో జరుగుచున్న అన్యాయం రొలగిందదాకా. కొన్ని సందర్భాలలో యిచ్చిన వేతనాలను తగ్గిస్తున్నారు. ఇదెక్కడి నీదాంతమో, అర్థం కాదు. ఇట్టి తలా తోకా లేని పనులు జరుగకుండా, మంత్రులు, విద్యాశాఖ వున్నతోద్యోగులు, పుపాధ్యాయ ప్రతినిధులు ఆందదుకలిసి కూర్చుని చర్చించదమని చెపితే మనమంత్రివర్గం పట్టించుకోకోవటంలేదు. ఒక్క కాగితం సెక్రటేరియట్ లోనికి వెళ్లి ఐయటపడాలంటే నెలలు, సంవత్సరాలు పడుతున్నది. ఈ జాప్యాన్ని తొలగించేందుకు ప్రయత్నమేలేదు. విద్యాపరముకంగా ఆంధ్ర ప్రభుత్వంలో పేరుపోయిన మందకొడితనాన్ని రూపుమాపాలంటే బలమైన ఉపాధ్యాయ వుద్యమం అవసర మెంతైనా వుంది.

తిరుపతి పట్టణ టీచర్సు గిల్డు లాంటి సంస్థను నిర్మించుకొని యిప్పటి సమస్యల పరిష్కారార్థం ఐకమత్యంగా పనిచేయుట శ్రేయస్కరం"

అనంతరం శ్రీ బి. సంజీవరావు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణమునకు ధన సహాయాన్ని అర్థించారు.

మునిసిఫ్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ నలసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

(వి. వి)

శ్రీ విజయరామరాజును గెలిపించండి

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లకు ఎన్నికల కమిటీ విజ్ఞప్తి

కడప, ఏప్రిల్ 12

శాసనమండలికి జరుగనున్న ఎన్నికలలో, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి శ్రీ వి. విజయరామరాజును గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేస్తూ ఎన్నికలకమిటీ క్రింది ప్రకటన చేసింది.

1947 నుండి నేటి వరకు ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులసాధనకు విద్యారంగంలో అభివృద్ధికర మార్పులకొరకు కృషిచేస్తున్న శ్రీ విజయరామరాజుగారు అభ్యర్థిగా మేముండున్నారు. మీ ప్రథమ ఓటును అభ్యర్థిస్తూ యిది వరకే మీకు విజ్ఞప్తులను పంపుకొనియున్నారు.

శ్రీ విజయరామరాజుగారు 1940 నుండి 49 వరకు ఉపాధ్యాయ వృత్తిలో వుండి విద్యుక్త ధర్మాలను నిర్వర్తించారు. ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కాలంలోనే బాపూజీ ప్రారంభించిన వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొనుటకు ముందుకువచ్చారు. కాని వయసు తక్కువన్న కారణంతో వీరికి అనుమతి లభించలేదు. అయినా పరిసర ప్రాంతాలలో జరుగు ఈ ఉద్యమానికి ఉడుతా భక్తిని తోడ్పడినారు. ఈ కాలంలోనే రిజిగిన ఒక ఉపాధ్యాయుల సమావేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రసంగించడంతో, అదే సమావేశంలో పాల్గొన్న విద్యాధికారి ఉగ్రుడయ్యాడు. సర్టిఫికెట్టును రద్దు చేస్తానని బెదరించాడు. క్షమాదృణ యిచ్చుకోవాలని హెచ్చరించాడు. కాని విజయరామరాజుగారు జంకక ఆత్మసాక్షికి విరుద్ధంగా క్షమార్పణ చెప్పకోవడం సాధ్యపడదని నిర్భీతిగా సమాధానం చెప్పారు. దేశభక్తి పూరితులైన ఉపాధ్యాయుల వత్తిడికి విద్యాధికారి లొంగక తప్పలేదు.

స్వాతంత్ర్య సముపార్జన తదనంతర ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంపై కేంద్రీకరించారు. తన కుటుంబంలోనివారందరూ ఉపాధ్యాయులైనందున వారి సాధక బాధకాలన్నిటిని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. అందుకే ఉపాధ్యాయుల బాధలను, గాధలను నివారించదానికి. ఉద్యమాన్ని పటిష్ఠంగా నిర్మించడానికి ఉద్యమించారు.

ఉద్యమంలో కృషి

బలమైన ఉపాధ్యాయ ఉద్యమం లేక వివిధ సంఘాలక్రింద ఉపాధ్యాయు లందరూ విభజింపబడియున్న రోజులవి. 1947 లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం జరిగింది. ఈ కృషిలో తనవంతు పాత్రను నిర్వర్తించారు.

1947 లో వేతనాల పెంపుదలకొరకై సాగిన సమ్మె కార్యక్రమాన్ని అగ్రనాయకులు చేశారు. ప్రభుత్వం తన పట్టుదలను విరమించుకొని 10 రూపాయలు స్కేలులో పెంచడంతో సమ్మె తప్పిపోయింది. ఉపాధ్యాయుల కుటుంబాలను ఉచితవైద్య సౌకర్యం; వారి బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యం; పెన్షన్ స్కీము; ఉద్యోగ విరమణ వయసు పెంపుదలలాంటి సౌకర్యాలను సాధించడకు ఆంధ్రదేశంలో సాగిన ఉపాధ్యాయుల ఆందోళన కార్యక్రమాన్ని సంఘటిత పరుచుటకు తీవ్రకృషి సాగించారు.

1957 లో వేతనాల పెంపు తర్వాత, ఉపాధ్యాయుల ఆర్థికాభివృద్ధిలో హెచ్చు లేదు. నిత్య జీవితావసర వస్తువుల ధరలు దృష్టిలోనికి తీసుకుంటే మనం పెంచమనేజీతం మనం అడగకుండా ప్రభుత్వమువారే యివ్వవలసియున్నది. ధరలను స్థిరీకరించమనికూడ మనం అడుగుతున్నాం. ధరలను స్థిరీకరించటం మీ వల్లకాన ప్పుడు తక్కువ ధరలకు వస్తువులు అందించమని అంటున్నాము. శాస్త్రీయమైనజీతాల స్కేళ్ళను ఏర్పరచమని చెబుతున్నాము. అందుకు ఒక హైకోర్టు జడ్జితో కూడిన ఒక కమీషన్‌ను నియమించమని అర్థిస్తున్నాము. ఒక అర్థికవేత్తను కూడ ఆ కమిషన్‌లో వేయవచ్చు. ఏది చెప్పినా ప్రభుత్వం వినిపించుకోవటంలేదు. అందువలన కొన్ని నిర్ణయాలు అనివార్యం అవుతున్నాయి.

ఈ నెల 18వ తేదీన మన కోర్కెల సాధన కొరకు మన పుపాధ్యాయులు బహిరంగ ప్రదర్శనలు చేయాలని మన సంఘం నిర్ణయించింది. తద్వారా ప్రజలదృష్టికి మన కష్టాలను తేలచుకున్నాము. దీనికి ప్రభుత్వము కదలకపోతేగనక సభల ఎదుట సామూహిక ప్రదర్శనలు జరుపదలుచుకున్నాము అప్పటికయినా ఆంధ్రమంత్రివర్గం నిద్రనుండితేలవగలదని ఆశిద్దాం.

ఉపాధ్యాయులను అణగకొట్టేందుకని ప్రవర్తనా నిబంధనలు అంటూ పెట్టారు. న్యాయంగా యిని రాజ్యాంగ సూత్రానికి వ్యతిరేకము. ఈ నిబంధనలు నవరించదగాలి. ఇలాగే రహస్య వైష్ణ వున్నవి. ఇవి పరిదాదుణం. వీటిని తీసివేయవలసి యున్నది

ఈనెలలో పార్లమెంటు ఎదుట 40వేలమంది పుపాధ్యాయులు తమకోర్కెలు ప్రతిధ్వనించేట్లు ప్రదర్శనలు చేయనున్నారు. దానికి మన వంతు పుపాధ్యాయులు కూడ ఢిల్లీకి రమ్మని ఆహ్వానం అందింది. ఆంధ్రమంచి కూడ ప్రతినిధులు వెళ్ళుతారు. నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు జీతం యివ్వడంలో జరుగుచున్న అన్యాయం రొలగిందదాకా. కొన్ని సందర్భాలలో యిచ్చిన వేతనాలను తగ్గిస్తున్నారు. ఇదెక్కడి నీదాంతమో, అర్థం కాదు. ఇట్టి తలా తోకా లేని పనులు జరుగకుండా, మంత్రులు, విద్యాశాఖ వున్నతోద్యోగులు, పుపాధ్యాయ ప్రతినిధులు ఆందదుకలిసి కూర్చుని చర్చించదమని చెపితే మనమంత్రివర్గం పట్టించుకోకోవటంలేదు. ఒక్క కాగితం సెక్రటేరియట్ లోనికి వెళ్లి ఐయటపడాలంటే నెలలు, సంవత్సరాలు పడుతున్నది. ఈ జాప్యాన్ని తొలగించేందుకు ప్రయత్నమేలేదు. విద్యాపరముకంగా ఆంధ్ర ప్రభుత్వంలో పేరుపోయిన మందకొడితనాన్ని రూపుమాపాలంటే బలమైన ఉపాధ్యాయ వుద్యమం అవసర మెంతైనా వుంది.

తిరుపతి పట్టణ టీచర్సు గిల్డు లాంటి సంస్థను నిర్మించుకొని యిప్పటి సమస్యల పరిష్కారార్థం ఐకమత్యంగా పనిచేయుట శ్రేయస్కరం"

అనంతరం శ్రీ బి. సంజీవరావు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణమునకు ధన సహాయాన్ని అర్థించారు.

మునిసిఫ్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ నలసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

(వి. వి)

కాకినాడ మోటార్ కార్మిక సంఘ వార్షికోత్సవం

కాకినాడ, ఏప్రిల్ 15

తూర్పు గోదావరిజిల్లా మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్స్ యూనియన్ కాకినాడ బ్రాంచి సాంవత్సరిక సర్వసభ్య సమావేశం డా ఎం. కె. విశ్వనాథంగారి అధ్యక్షతను ఏప్రిల్ 11 వ తేదీన కాకినాడలో జరిగింది.

మోటారు కార్మికుల పని పరిస్థితులు మెరుగుపరచుకొనుటకు యూనియన్‌ను స్థాపించినది లగాయతు పోరాటాలు నడిపి, అనేక విజయాలు సాధించిన విషయం. రామదాసు మోటారు కంపెనీ యజమానులు పనిపట్టి యూనియన్ కార్యకర్తలనేకులను డిస్మిస్ చేయగా, యూనియన్ పూనుకొని కార్మికులకే సులుకోర్టులలో నెగ్గించి విజయం సాధించిన విషయాన్ని అధ్యక్షులు తమ ప్రసంగంలో ప్రస్తావించి వివరించారు. కాని యజమానులు కోర్టులో నెగ్గిన కార్మికులను పనిలో పెట్టుకోక హైకోర్టు వరకువెళ్ళుచున్నారనీ, యూనియన్ సట్టుదలలో కార్మికులకోర్కెల వివాదాన్ని హైద్రాబాద్ లేబరుట్రిబ్యునల్ ముందుఉంచిందనీ తెలిపారు. ఆర్థిక బాధలకు గురిఅయినప్పటికీ యూనియన్ సక్రమంగా పని చేస్తున్నదన్నారు. కంపెనీవారు విచ్ఛిన్నకర వ్యక్తులతో పోటీ యూనియన్ నొకదానిని ఏర్పరచిన ఈ పరిస్థితులలో యావన్మంది కార్మికులు సమైక్యంగా నిలిచి తమపోరాటాన్ని చివరివరకు సాగించి, హక్కులను సంపాదించుకోవలనని విజ్ఞప్తి చేశారు.

శ్రీ పతి ఉమామహేశ్వర శర్మ, శ్రీ కనకాల మెకట రమణగార్లు నిర్మాణ సమస్యల గురించి మాట్లాడారు. డా॥ ఎం. కె. విశ్వనాథం అధ్యక్షులుగా, శ్రీ దేవిశెట్టి సీతారాం ఉపాధ్యక్షులుగా, శ్రీ పతి ఉమామహేశ్వరశర్మ కార్యదర్శిగా, శ్రీ మల్లవరపు రామన్న కోశాధికారిగా మరొక 11 మంది సభ్యులుగా నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. (వి. వి.)

రామదాసు కంపెనీ కార్మికుల విజయం

కాకినాడ, ఏప్రిల్ 15

కాకినాడలో శ్రీ రామదాసుమోటారుట్రాన్సుపోర్టు కంపెనీవారికి, తూర్పుగోదావరి జిల్లా మోటారు వర్కర్సు యూనియన్‌కూ, కార్మికులను1963వ సంవత్సరములో పనినుండి డిస్మిస్ చేసినందువల్ల ఏర్పడిన పారిశ్రామిక వివాదములో కార్మికులకు విజయం కలిగింది

గుంటూరు లేబరుకోర్టువారు ఇచ్చిన తీర్పులు ప్రకారము 1. తూర్పుగోదావరి జిల్లామోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ సహాయకార్యదర్శి. అదే కంపెనీలో మెకానికు అయిన శ్రీ పతి ఉమామహేశ్వరశర్మనూ, చెకింగుగుమాస్తా శ్రీ శంకాబత్తుల రామసుందరరావునూ కంపెనీ వారు కోర్టు వారివద్ద డిస్మిస్ చేయుటకు కోరిన 33 (3) వర్గీకరణను నిరాకరిస్తూ, పనినుండి తొలగించినరోజునుండి వారికి పూర్తి జీతమిస్తూనూ, సర్వీసును కంటిన్యూచేస్తూనూ, ఇంకనూ ఆ కార్మికులు వద్ద ఇద్దరికి ప్రతిపక్షంగా బయ్యలుకు గాను మరొక 100 రూపాయల చొప్పున ఇవ్వవలసినదిగాను కోర్టువారు తీర్పునిచ్చినారు అదే కంపెనీలో బ్లాక్ స్మిత్ శ్రీ పిలాని భూలోకం, దళింగు గుమాస్తా నల్లల చిన్నారావు, కాపు మూరి సోమలింగం గార్లను తిరిగి పనిలో పెట్టుకొని వారిని పనినుండి తొలగించిన నాటినుండి పూర్తి జీతమిస్తూ సర్వీసు కంటిన్యూ చేయవలసిందిగా తీర్పు నిచ్చినారు.

కంపెనీవారికి, యూనియన్‌కు ఏర్పడిన పారిశ్రామిక వివాదములు ఆరిటిలోను బస్సు కార్మికులకు అనుకూలముగాను, ఒకటి యజమానులకు అనుకూలముగాను తీర్పులు వచ్చినవి.

కాకినాడలో శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు మేనేజిమెంటుపై కోర్టుతీర్పులు వచ్చినా ఈ కేసుకు సంబంధించిన కార్మికులను తీసివేసినందువల్ల 1963 వ సంవత్సరములో కార్మికులు నిరసనవ్రతం చేసియున్నారు.

పై కేసులలో యూనియన్‌తరపున ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ యం. వి. భద్రంగారు కోర్టులో వాదించినారు (వి. వి.)

స్కేలులో మూడు అడ్వాన్సు యిన్‌క్రిమెంట్లను యివ్వటంలేదు. స్టూలుఅసిస్టెంట్లుగాక పండితులు కావడమే ఒక నేరంగా వుంది. పీరియడ్లు లేవని మొటిగ్రేసు హిందీ పండితుల పోస్టులను ముజూరు చేయరంలేదు. ప్రతి పూర్తి హైస్కూలులోను మొటిగ్రేడు పండితులను, పీరియడ్లతో నిమిత్తం లేకుండా నిడుముంచాలన్న మనకోర్కెల సాధ్యానికి ఇంకా తీవ్రకృషి జరుగవలసియు ది. డి. ఏ. పర్సర్ స్కేలులో పెరుగుదలకు జరిగిన అన్యాయాన్ని మార్చించుకోవలసియు ది. పి. యి. టి. అప్గ్రేడ్ టీచర్ల సమస్యలేగాక, హెడ్మాష్టర్ల స్కేళ్ళ మార్పునకైతం వుద్యమం ద్వారా గట్టిప్రయత్నాలు జరుగవలసియుంది.

మొదటి ఓటును విజ్ఞప్తి

మిత్రులారా, ఎన్నిక లనగానే అహంపూర్వరంగంపైకి వచ్చిన వ్యక్తి కాదు శ్రీ విజయరామరాజు. గత 17 సంగా ఉపాధ్యాయుల సేవనే ధ్యేయంగా పెట్టుకొని — వారి సమస్యల సాధనకు నిరంతరకృషి సాగిస్తున్నారు. వారి ఉద్యమకృషికి తోడు శాసనమండలి సభ్యత్వం — ఉపాధ్యాయుల హక్కుల సాధనకు దురిత ఉపకరిస్తుంది. అందువల్ల మీ ప్రథమ ఓటు యిచ్చి — యిస్తించి వీరి విజయానికి తోడ్పడాలని, మీకు తోచిన ఆర్థిక సహకారం ఇచ్చి తోడ్పడాలని ప్రార్థన

ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయ పద్దుకు సంబంధించి కృష్ణా లోకల్ బ్రాంచి అధికారి కమిటీలో ఏర్పడిన రెండు ఖాళీలకు ఎప్రిల్ 10 న జరుపబడిన బై ఎలక్షనులో గుడివాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. రాజారావయ్య, మచిలీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొలకలమూడి సత్యనారాయణ, కృష్ణాజిల్లా లోకల్ బ్రాంచి అధికారి సభ్యులుగా ఎన్నికైనారు.

ఉప్పులపాడు గ్రామ చావిడివద్ద సత్యాగ్రహం

జమ్మలమడుగు, ఏప్రిల్ 15

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకా యస్. ఉప్పులపాడు గ్రామములో యువజనసంఘ ఆధ్వర్యాన జరుగుచున్న శ్రీ బి. ముద్దులేటి రెడ్డిగారు గ్రామ చావిడివద్ద 12వ తేదీ నుండి సత్యాగ్రహం ప్రారంభించినారు. ఈ నెల 12వ తేదీనుండి 18వ తేదీవరకు పికెటింగ్ చేస్తానని ఆయన నోటీసు ఇచ్చి వున్నారు. ఇదే విధంగా పెద్దపసుపుల, దేవగుడి మిగతా 4,5 గ్రామాలలో గ్రామ చావిళ్ళదగ్గర సత్యాగ్రహము చేయుటకు అక్కడి కార్యకర్తలు ముందుకు వస్తున్నారు.

కదిరి సత్యాగ్రహులకు ఆరు రోజుల శిక్ష

ధర్మవరం, ఏప్రిల్ 15.

అనంతపురం జిల్లా కదిరిలో శ్రీ టి. గురివిరెడ్డి, శ్రీ మదార్ వలీగార్ల నాయకత్వం క్రింద ఏప్రిల్ 1 వ తేదీన 10 మందితో సత్యాగ్రహం చేసిన దళానికి జేశరక్షణ చట్టం క్రింద 13 రోజులు రిమాండు తర్వాత. ధర్మవరం మునసబ్ కోర్టువారు మొన్న ఆరు దినముల సాధారణ శిక్షవిధించారు. సత్యాగ్రహసత్యులు: శ్రీయుతులు గురివిరెడ్డి. ఎన్. మదార్ వలీ. టి. నల్లప్ప. బి. గంగన్న. టి. నారప్ప. ఎం. రామిరెడ్డి బి. చెన్నకేశవులు. రామస్వామి. ఎం. చెన్నరాయుడు. బయన్నగార్లు.

కూలి పెంచాలని విజయవాడ చుట్టుల కార్మికుల అభ్యర్థన

విజయవాడ, ఏప్రిల్ 15

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుటవల్ల ప్రస్తుతం పనివారికి యిస్తూవున్న మజూరీలు, కుటుంబ పోషణకు యే మాత్రమూ చాలనందువల్ల. యజమానులుపనివారి కోర్కెలను సానుభూతితో పరిశీలించి ప్రస్తుతం ఇస్తూవున్న మజూరీమీద 50 పైసలు పెంచమని కోరుతూ విజయవాడ చుట్టుల పనివారి సంఘ సమావేశంలో తీర్మానించారు.

ముక్తా కార్మికసంఘ కార్యాలయములో జరిగిన ఈ సమావేశానికి కార్మికనాయకులు శ్రీ యిల్లిపల్లి సోములుగారు అధ్యక్షత వహించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఉప్పలపాటి వెంకట సుబ్బరాజు అధ్యక్షులుగాను, శ్రీ జాగు వెంకటరావు ప్రధాన కార్యదర్శిగాను, మరొక పదిహేనుమంది సభ్యులు గల కార్యవర్గాన్ని ఎన్నుకోవడమైనది.

సూళ్లూరుపేట బ్లాక్ కమ్యూనిస్టు సమావేశం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12

నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం శ్రీ వేనాటి అనుదాదలంరెడ్డిగారి అధ్యక్షతను ఏప్రిల్ 9 న సూళ్ళూరుపేటలో జరిగింది.

శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డి అకాల మరణానికి యీ సమావేశం గాఢ సంతాపం చెందుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెల్పారు.

దక్షిణ నెల్లూరుజిల్లా. రాష్ట్ర కమ్యూనిస్టు సమితుల నిర్ణయాలను దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. శంకరయ్యగారు వివరించారు. శ్రీ సి. సి. సుబ్బయ్యగారు కూడ సమావేశంలో పాల్గొన్నారు.

సూళ్ళూరు బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా శ్రీ డి. టి. పరమానందం, సహాయ కార్యదర్శిగా శ్రీ కె. కోదండరామిరెడ్డి. శ్రీయుతులు జక్కుల గణేశం, ఎన్. బాబు ఎస్. వి. సుబ్బయ్య, వి. అరుణాదలం రెడ్డి: బి. మునిస్వామిగార్లతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఖమ్మం హోటల్ కార్మిక వార్షిక సభ

ఖమ్మం, ఏప్రిల్ 10

ఖమ్మం పట్టణ హోటల్ వర్కర్సు యూనియన్ వార్షిక మహాసభ నిన్న ఇవ్వబడ శ్రీ కె. గోపాల్ గారి అధ్యక్షతన జరిగింది. వందమంది హోటల్ కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. గత సంవత్సర కార్య కలాపాల నివేదికను కార్యదర్శి శ్రీ నిమ్మలూరి కనకరాజు ప్రవేశ పెట్టారు. దర్శన తదనంతర దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

గత 7-8 సంవత్సరాలుగా హోటల్ వర్కర్సు యూనియన్ ఏర్పడి కార్మికుల హక్కుల కోసం ఎంతో అందోళన జరిపింది. కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడంగా చేసి దాన్ని అమలు జరిపించుటకు కృషి చేసింది.

ఈవిధంగా కార్మికులందా ఐక్యంగావుండుతమకోర్కెలను సాధించుకుంటున్న సమయంలో ఇప్పుడుకొంతమంది విచ్ఛిన్నకారులు ఇటీవ

రేడియో

ఆదివారం, ఏప్రిల్ 19
శక 1886 చైత్ర 30

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 రామదాస కీర్తనలు; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంగీత శిక్షణ: 7-30 'ఆమర వాణి': 7-45 త్యాగరాజ కృతి సమాప్తాయం: 8-00 అం. వా: 8-15 ప్రాంజలి; 8-30 పాంపెల్లి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 తె. నుబులక్ష్మి; మీనా: 1-00 హై. రిలే: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

3-00 యువజనుల నంచికా కార్యక్రమం: 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 నేటి విశేషం: 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య సమరోహ: 8-30 మేటర్స్ ఆఫ్ మూమెంట్ - (ఆంగ్లం): 8-45 పిల్మ్ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 ఈ నెల పాటు: 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు: 9-45 లలిత సంగీతం: 10-00 వీణ: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంగీత శిక్షణ; 7-30 వి.రిలే; 7-45 వయోలిన్; 8-00 అం. వా: 8-15 లలిత సంగీతం; 8-30 సుబ్బరామ సంగీత్; 8-45 పిల్లలకు పాటలు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-00 స్త్రీల కార్యక్రమము; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రాదేశిక్ సుగమసంగీత్; 2-10 ఉ. వా: 2-20 బాల వినోదం; 3-00 వి. రిలే; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 'సగర వాణి': 7-00 తె. వా: 7-15 స్త్రీయ కవిత - ఉర్దూ; 7-30 వ అకాశవాణి సాహిత్య సమరోహ- తెలుగు; 8-30 వి. రిలే; 8-45 హిందీ ప్రసంగం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 ఉర్దూ సాహిత్య సమరోహ - లక్నో రిలే; 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వరకు; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వరకు; 8-30 వీణ; 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వరకు; 2-10 కదంబం; 2-20 హై. ఎ. వరకు; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వరకు; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హై. బి. వరకు; 8-45 'అతిథి కాలు'- సంగీతరూపకమునుండి పాటలు; 8-55 హై. ఎ. వరకు; 9-15 అంగ్లమున; 9-25 విరామ సంగీతం; 9-30 సంగీతామృతం; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

30.38 మీ (9920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 ఎ. ఎస్. జ్ఞాన స్కందన్; 8-00 అం. వా: 8-15 నాదస్వరం - తి. రిలే; 9-15 సమాప్తి.

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు; 11-30 కళారంగం; 12-00 హుమాయి; 12-30 సూర్యకాంతి - తి. రిలే; 1-00 వాద్యగోష్ఠి; 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా: 2-00 మధుర గీతం; 2-10 'పాపాచులర్'; 3-00 'అన్నై ఇల్లం' - తమిళ సంక్షిప్త శబ్ద చిత్రం; 4-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 మ. ఎ. వరకు; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ - (తమిళం); 6-35 టి. ఎమ్. త్యాగరాజన్; 7-00 తె. వా: 7-15 వీణ, వయోలిన్ విలయ విద్వాంసులు: 7-30 వ అకాశవాణి సాహిత్య సమారోహ: 8-30 వీణ; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-30 యు. యస్. ప్రసంగాలు - ఆంగ్లం; 9-45 పాశ్చాత్య సంగీతం; 10-35 సమాప్తి - జన గణ మన.

గుంటూరుజిల్లా దేవరపూడి గ్రామ శివారు బొడ్డులూరివారిపాలెం గ్రామములో నూతన ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవ సందర్భమున 1964 మే నెల 5, 6, 7, 8 తేదీలలో జిల్లా వైజ్ఞానిక, అటల పోటీలు జరుగుతాయి.

సీతారామరాజు స్మారక ఉత్సవాలు ఘనంగా జరపండి

స్మారకోత్సవ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పడాల రామారావు విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 18

అల్లూరి సీతారామరాజు స్మారకోత్సవ సంఘ ప్రధాన కార్యదర్శి (శ్రీ పడాల రామారావు యీ దిగువ విజ్ఞప్తిని చేస్తున్నారు.

"గత నాలుగేండ్లుగా అల్లూరి సీతారామరాజు స్మారకోత్సవాలను ఆంధ్రప్రజలు, ఆంధ్రదేశమంతటా ఘనంగా జరుపుతూ వున్నారు.

నేడు మనదేశములో హిందూ-ముస్లిం మత కలహాలు జాతీయోద్యమంలో అనైక్యతలు, భారత పునర్నిర్మాణ మహాక్రమంలో స్వాతంత్ర్యపరాయణత్వం భారత మహాప్రజలలో దైన్యం, దరిద్రం, విద్యలవిడిగా పెచ్చరిల్లుతున్నవి. ఈ రోజుల్లో, కామంగా దేశస్వాతంత్ర్యానికై త్యాగంచేసిన దారిపొడుగునా యధిక తర్పణలు గావించి, ఆత్మ బలిదానమొనగిన అచ్చమైన మన ఆంధ్రసింహుని స్మారకోత్సవాన్ని యీ ఏడాది వచ్చే మే నెల 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకూ మరింత సమధికోత్సాహంతో చేయవలసిన గుడుతర కర్తవ్యం ఆంధ్ర ప్రజలపై ఉందని వేరుగా చెప్పనవసరం లేదు.

గతంలో యీ స్మారకోత్సవాల సందర్భంలో ప్రభుత్వం అనేక వాగ్దానాలుచేసింది. మోగుల్లుతో భీమవరంలో, సీతారామరాజును బ్రిటిషుకర్తలు కాల్చివేసిన కృష్ణదేవిపేటలో కొన్ని స్మారక చిహ్నాలను నెలకొల్పుతానని చెప్పింది. అవేమీ ఇంతవరకూ నిర్మింపబడలేదు.

సీతారామరాజు పిఠాపురిలో పాల్గొని నేటికీ కటిక దారిద్రంలో, అనారోగ్య క్లేశాల్లో బ్రతుకుతున్న శ్రీ మల్లుదొర, శ్రీ శరభన్నవర్మల్ మొదలైన అనేకమంది వీరులకు, పిఠాపురీలో వారివద్దనుండి లాక్కున్న ఆస్తులనైనా తిరిగి ఇవ్వలేదు. తీవ్రమైన కృషిద్వారా, స్వదేశీయ మాజీమంత్రి శ్రీ సత్యనారాయణరాజాగారి పుణ్యమా అంటూ సీతారామరాజు సోదరునికి ఒకనికిమాత్రమే నెలకు రు. 80/-ల తీపి తాత భృతిని ప్రభుత్వం ఇస్తున్నది.

ఈ పిఠాపురీలో కుటుంబాలకు కుటుంబాలనే నష్టపోయి యావజ్జీవ కారాగారాల్ని అనుభవించి ఆణగారిపోతున్నవారికి ఇంతవరకూ సరైన సహాయమేమీ అందలేదు. నాకు గత 8 వ తేదీనే వచ్చిన ఒక దీనాతి దీనమైన లేఖనుచూస్తే, ఆ తెలుగుతోడుల కుటుంబాల ఆయోమయస్థితి అర్థమౌతుంది.

పిఠాపురీకాలంలో చరిత్రాత్మకమైన పోరాటం జరిగిన చింతపల్లి చరిత్రలోని మెదవలస గ్రామానికి చెందిన శ్రీ కంకిపాటి శరభన్న పడాల్ ఇలా వ్రాస్తున్నారు.

"నా పేరు కంకిపాటి శరభన్నపడాలు. నేను శ్రీ అల్లూరి సీతారామరాజుగారి పిఠాపురీలో పనిచేసే జీపింకి ఉన్న రాజకీయ బాధితుడను. 1922 ఆగస్టు నెలలో ప్రారంభమైన రాజుగారి పిఠాపురీలో మేము అనగా మా తండ్రి (1) కంకిపాటి బాలయ్య పడాల్ (2) మా పినతండ్రి కంకిపాటి బొజ్జి పడాల్. (3) మా అన్నగారు కంకిపాటి మల్లు పడాల్ (4) మా పినతండ్రి కంకిపాటి కొత్తన్న పడాల్ (5) నేను కంకిపాటి శరభన్న పడాల్ చేరి ఉన్నాము. నా యిద్దరి పిన తండ్రులు, నా తండ్రి నా అన్నగారు పిఠాపురీలో చనిపోయినారు. బ్రిటిషు ప్రభుత్వంవారు సన్ను 1924 సంవత్సరం జూన్ నెలలో అరెస్టు చేసినారు. 6 నెలలు విశాఖపట్టణంలో ఉంచి, తర్వాత 20 సంవత్సరాలు యావజ్జీవ శిక్ష విధించి, రాజమండ్రి సెంట్రలు జైలుకు పంపినారు. ఆ చుట్ట 3 నెలలు, రాయవేలూరులో సంవత్సరం, కోయంబత్తూరులో 11 సంవత్సరములు జైలు నందుంచినారు. బరంపురం జైలులో 1 సంవత్సరం ఉంచినారు. తర్వాత కటక్ జైలులో శిక్ష అనుభవించు తుండగా విడుదల చేసినారు. నేను జైలులో నుండగా బ్రిటిష్ ప్రభుత్వంవారు మెదవలస గ్రామంలో నాకున్న ఆస్తి, బంగారము, వెండి, వళపులు, ధాన్యము అన్నియు వేలం వేసినారు. వీటి విలువ సుమారు 10 వేల రూపాయల వరకూ సర్వనాశనం అయినది. ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసుకొనగా భారత ప్రభుత్వ హోంశాఖవారు రు 1000 లు మాత్రము 1961లో మంజూరు చేసినారు. అని నాకు సంభవించిన రోగములకూ, ఇతరములగు జీవనాధారము లేని నా ఆర్థిక ఇబ్బందులకు అర్చయి పోయినవి. నేను నష్టపడిన ఆస్తికి తగిన విలువ ఇస్తిందమని కోరుతూ ప్రభుత్వమునకు తిరిగి ఎన్ని విన్నపములు పంపుకొన్న నూ కూతడ చేయులేదు. నేను ప్రస్తుతము, జీవన ధారములేక యీ కొండలలో తలదాచుకొని బ్రతుకుచూ కాలము గడుపుచున్నాను. మీరు నా బాధలను ప్రభుత్వము వారిదృష్టికి తీసుకొనిపోయి. నా ఆస్తికి తగిన విలువను తెప్పించుటకు తమ పలుకుబడిని ఉపయోగించి యీ దీనుని రక్షింపగలందులకు ప్రార్థిస్తూ ఉన్నాను."

ఇదీ ఉత్తరం. ఈ బాధితుడు కోరుతున్నది - కొల్లగొట్టిన తన ఆస్తికి పరిహారం; అంతేగాని తాను చేసిన త్యాగానికి పరిహారం కాదు.

ఇక నరసింహపాలెంలో పుల్లుబొరగారి పంట పొలాలు నైతం కొల్లగొట్టబడ్డాయి. ఇంతవరకూ ఒక చిల్లిగవ్వకూడా ప్రభుత్వం ముట్టచెప్పలేదు. రాజకీయ బాధితులపేరిట అనేకమంది తమ అనుయాయులకు, ఇంత విలువైన భూములు చేయకపోయినా పాలాలను దక్కుచు పర్చిన ప్రభుత్వం, యీ పిఠాపురీ జోడుల పోగొట్టుకున్న ఆస్తినైనా తిరిగి ఇవ్వకపోవడం మహా ఘోరం కాదా?

అంచేత యీ ఏడు జరిగే స్మారకోత్సవాలలో యీ రాజకీయ బాధితులవాణి సర్వత్రా వినిపించాలి, పిఠాపురీలో నష్టపోయిన ఈ వీరులందరికీ ప్రభుత్వం సహాయాన్ని వెంటనే అందించాలని, గతంలో వాగ్దానం చేసిన స్మారక చిహ్నాల నిర్మాణానికి పూనుకోవాలని డిమాండుచేయాలి.

గత ఏడాది మనం, తదితర గ్రామస్థులు, సీతారామరాజు పట్టుబడ్డ మంప గ్రామంలో రెండునిలువుల స్మారకస్థూపాన్ని నిర్మించారు. ఈ ఏడాదికూడా మే 12, 13, 14 తేదీల్లో స్మారకోత్సవాన్ని ఘనంగా జరపడానికి అప్పుడే కరపత్రాలు వేశారు. ఆటల, నాటక, నాటికల పోటీలుకూడా పెట్టారు.

రాజమండ్రిలో కూడా అదే తేదీల్లో సీతారామరాజు జంక్షన్‌లో ఉత్సవాలను జరుపడానికి ఉత్సాహంగల యువకులు అన్ని ప్రయత్నాలూ చేశారు.

అనకాపల్లిలో పెద్ద ఎత్తున జరిపి, ఆ సభలకు ప్రముఖ నినినటుడు శ్రీ ఎన్. టి. రామారావును తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

కారణాంతరాలవల్ల గత సంవత్సరం ఒక్కరోజు మాత్రమే యీ ఉత్సవాన్ని జరిపిన గుంటూరులో యీ ఏడు ఇంకా ఎక్కువరోజులు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణదేవిపేట, రామచంద్రపురం, విజయనగరం, విశాఖపట్నం మున్నగు ప్రాంతాలవారుకూడా సర్వ సన్నాహాలూ చేస్తున్నారు.

ఆంధ్రదేశం అన్నిమూలలా రేపు మే 7 నుండి 14 వరకూ యీ ఉత్సవాన్ని మనంగా జరిపి, పిఠాపురీ వీరులకు తక్షణసహాయ మందిస్తవలసిందిగా, ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

గతాన్ని స్మరించని జాతికిభవిష్యం ఉండదు. గతంలోని మన వీరులుదేసిన త్యాగాలే, నేటి, రేపటి మన భారత పునర్నిర్మాణ కర్తవ్యాలకు గాని, దారిద్ర్యంపై మనం జరుపు పోరాటానికి గాని ఉత్తేజం కలిగిస్తుందన్న నగ్నసత్యాన్ని ఎవ్వరూ మరువజాలరని నమ్ముతున్నాను."

యర్రబాలెంలో యువజనసంఘం ఆటల పోటీలు

మంగళగిరి, ఏప్రిల్ 16

గుంటూరుజిల్లా యర్రబాలెం గ్రామ యువజనసంఘం ఆధ్వర్యాన స్టూడెంట్స్ రేస్, ఆంధ్రప్రదేశ్ చెరుగురు పోటీలు. మే నెల 1వ తేదీ నుండి 3వ తేదీవరకు యర్రబాలెంలో జరుగుతాయి. ఏప్రిల్ నెల 22వ తేదీ వరకు పోటీల్లో పాల్గొనేవారు తమ దరఖాస్తులను ఆర్గనైజరుకు అందజేయవలెను. (వి. వి.)

ఖండచక్కెర పరిశ్రమపై అభివృద్ధి ప్రదర్శనలు

వెల్లటూరు, ఏప్రిల్ 16

గుంటూరు జిల్లా వెల్లటూరులో ఆంధ్రప్రదేశ్ ఖాదీ విలేజ్ యింపస్ట్రీస్ బోర్డు తరఫున వెల్లం, ఖండ చక్కెర పరిశ్రమాభివృద్ధి గురించి కాన్పూరునుండి వచ్చిన వ్యాను ద్వారా చెరకు వేయు పద్ధతి, వెల్లం, పంచదార తయారీ పద్ధతిలో తయారు చేయు విధములు ప్రదర్శింపబడినవి. వెల్లం తయారు చేయునపుడు రంగు నిమిత్తం ప్రభుత్వ నిషిద్ధమైన హైడ్రోస్ ఉపయోగించుట వలన క్షయ వ్యాధి వచ్చునని, వెల్లం రంగు నిల్వపుండుటకే గాక ప్రజారోగ్యానికి భంగమని హెచ్చరించాడు. డిపార్టుమెంటుద్వారా "సుక్లయిబొక్కు" పురిటి పుణ్యం సప్లయి చేయబడుచున్నదని ప్రజారోగ్యానికి, రంగు మాయకుండుటకు వుత్పత్తి దారులు వుపయోగించుట మంచిదని సలహా యిచ్చారు. రైతుల వుపయోగం నిమిత్తం పెసలు సగం ధరకు అప్పగాను, మిగిలిన సగంగ్రాంటుగానూ సప్లయిచేయబడుచున్నదని, క్రషర్లు లోను ద్వారా స్థానిక డిమాన్‌స్ట్రేటర్ గారి ద్వారా సప్లయి చేయబడునని, రైతులు విరివిగా వాడి ప్రభుత్వ సహాయం పొంద వచ్చని చెప్పారు. వెల్లటూరులోని స్థానిక డిమాన్‌స్ట్రేటరు శ్రీ డి. వి. రమణారెడ్డిగారు సొసైటీని ఏర్పాటు చేశారు.

హోం మంత్రుల సమావేశం కొంతవరకు సఫలమైనట్లే

పాకిస్తాన్ శాసనసభలో హోంమంత్రి శ్రీ హబిబుల్లాఖాన్ ప్రకటన

రావల్పిండి, ఏప్రిల్ 15

ఇటీవల జరిగిన భారత-పాకిస్తాన్ హోంమంత్రుల సమావేశం ఉభయదేశాలలో మత సామరస్యం నెలకొల్పి, అల్పసంఖ్యాక వర్గాల ప్రజలలో భద్రతా భావాన్ని, విశ్వాసాన్ని కలిగించే సమస్యపై "సంతృప్తికరమైన ఒప్పందాన్ని" సాధించిందని పాకిస్తాన్ హోంమంత్రి శ్రీ హబిబుల్లాఖాన్ నేడిక్కడ పాకిస్తాన్ శాసనసభలో తెలియచేశారు.

ఈచర్చలో కలకత్తాలో, పశ్చిమబెంగాల్‌లోని తదితర ప్రాంతాలలో ముస్లిములపై జరుగుతున్న హత్యాకాండపై ఆమోదించిన వాయిదా తీర్మానంపై చర్చ జరపడం వల్ల రెండవదఫా చర్చలకు విఘాతం కలిగి వచ్చిన ఆయన అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన చర్చలు పాక్షికంగా సఫలమైనవే, లేదా పాక్షికంగా వైఫల్యం పొందినవే చెప్పడం కష్టమని, అయితే అవి మత సామరస్య సమస్యపై సంతృప్తికరమైన ఒప్పందాన్ని సాధించాయని, భారతీయ ముస్లింలను తూర్పు పాకిస్తాన్‌లోనికి తరిమివేయడం, తూర్పుపాకిస్తాన్‌నుండి హిందువులు వలసవెళ్ళిపోవడం - అనే రెండు సమస్యలను విచారించే విషయాన్ని వచ్చేవర్షాకాలం విడిచిపెట్టడానికి వాయిదా వేశామని శ్రీ హబిబుల్లాఖాన్ పేర్కొన్నారు. ఈ రెండు సమస్యలను మనం అంగీకరించలేనని చెప్పడం సరికాదని ఆయన అన్నాడు.

రెండవదఫా చర్చలలో మనం విజయం పొందగలమని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

స్పీకర్ శ్రీ ఫజుల్‌ఖాదిర్‌చౌధరి వాయిదా తీర్మానంపై చర్చకు తేదీని నిర్ణయించలేదు.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంపై పాకిస్తాన్ భద్రతకు ప్రమాదం కలిగిస్తూ అమెరికా సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో ప్రవేశించి సంచరిస్తున్న విషయాన్ని ప్రభుత్వం సకాలంలో సక్రమంగా గుర్తించి లేకపోవడంపై అంతకుముందు శ్రీ అబ్దుల్‌హక్ ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదించాడు. స్పీకర్ ఈ తీర్మానాన్ని తోసివుచ్చారు.

అన్య ప్రభుత్వాలదర్యాలకు పాకిస్తాన్ ప్రభుత్వం ఏ విధంగానూ బాధ్యురాలు కాజాలదని స్పీకర్ పేర్కొన్నారు. సప్తమ నౌకాదళం భారతప్రభుత్వ ప్రోత్సాహంపై హిందూ మహాసముద్రంలో ప్రవేశించిందని చేసిన ఆరోపణను ఆయన తిరస్కరించారు.

తెనాలిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

తెనాలి, ఏప్రిల్ 16

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెనాలి నాగరికులందిరంతో మునిసిపాలిటీవారి ఆధ్వర్యాన చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు గారి అధ్యక్షతను ఇటీవల సభ జరిగింది.

ఉదయం పాఠశాలల బాల బాలికలు ఊరేగింపు జరిగింది.

సభను మునిసిపల్ హెల్తు ఆఫీసరు డాక్టరు ఆర్. గాంధీ ప్రారంభించారు.

సభలో క్షయ వ్యాధివలన కలుగు ప్రమాదాన్ని గురించి దాని నివారణకు అవసరమైన పద్ధతులను వివరించు ఈ డాక్టరు కుర్రా వీరరాఘవయ్య చౌదరి, డాక్టరు బలిజేపల్లి పుల్లయ్య డాక్టరు కాజ నరసింహారావు, డాక్టరు జి. హరిప్రసాదరావు గారలు మాట్లాడారు. (వి. వి)

గుంటూరు జిల్లా పర్కింగ్ రైసుమిల్లు అసోసియేషన్ సభ

తెనాలి, ఏప్రిల్ 11

గుంటూరుజిల్లా పర్కింగ్ రైస్ మిల్లు (లవైల) అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న తెనాలి స్టువార్ట్ టాకీస్‌లో జరిగింది.

జిల్లాలోని అనేక తాలూకాలనుండి 100 మందికిపైగా సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఆసోసియేషన్ అధ్యక్షులు శ్రీయాదగిరి లక్ష్మీనారాయణ గారధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ 1963 ఆగస్టులో ప్రభుత్వం తీసుకువచ్చిన నేర్పుగూర్చు ఎమెండుమెంటు ఆర్డినెన్సులిగే ఇబ్బందులను, ఇటీవల వచ్చిన స్టే ఆర్డరును గురించి వివరించారు.

శ్రీ పల్లపోలు పాంబయ్య (పేదపాలెం) గారు మాట్లాడుతూ లైసెన్సు రావాలంటే ఎంతో ఇబ్బంది పడవలసి వస్తున్నదన్నారు. మామూలు పద్ధతి ప్రకారయితే 22 మా బియ్యం వస్తుంది. మల్లప్పుడు ఏర్పాటు చేస్తే ఆదనంగా 3 మానికలు లభ్యమవుతాయి. కాని ప్రభుత్వం దానికి టెక్నికల్ ఇబ్బందులున్నవని సంవత్సరాల తరబడి లైసెన్సులు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నది. జాతీయం విషయంలో గూడ ప్రభుత్వం పెద్ద పరిశ్రమల జోలికి పోకపోవడము దాని పిరికితనానికి నిదర్శనమన్నారు.

తర్వాత శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య, శ్రీ చదలవాడ రంగయ్య, శ్రీ వన్నవనేని శ్రీరాములు, శ్రీ బంత్లమూడి భూషయ్యగార్లు మాట్లాడారు.

తర్వాత జిల్లా అసోసియేషన్‌కు రేపల్లె, బాపట్ల, గుంటూరు, తెనాలి తాలూకాలనుండి కార్యవర్గసభ్యులుగా కొంతమందిని కో-ఆప్టు చేసుకొన్నారు. క్రింది తీర్మానాలు చేశారు.

రెవిన్యూశాఖవారు లైసెన్సుల విషయంలో చేస్తున్న జాప్యాన్ని తగ్గించవలసినదిగాను, హుల్లర్‌ను షెల్లర్‌గామార్చే విషయములోవున్న చిక్కులను తొలగించవలసినదిగాను తీర్మానించారు. దీనివల్లవున్న ప్రయోజనాన్ని ప్రభుత్వం గుర్తించేలాగున తగు చర్యలు తీసికొనుటకు రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలను కోరారు.

ఎలక్ట్రిసిటి విషయంలో కట్టుతున్న ఇబ్బందులపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుటకు 5 గురితో కమిటీని ఎన్నుకొన్నారు.

రైస్‌మిల్లులు, హైర్‌వర్కింగ్ రైస్‌మిల్లులు నీటిలో భేదాలను రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు సరిగ్గా, గుర్తించాలనీ, వారు విధించే నియమాలను రెండు మిల్లులకు వేరు వేరుగా ఉండాలనీ, జాతీయం చేసే విషయంలో వీటి రెంటికి తేడాను ప్రభుత్వం గుర్తించాలని తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ ఆర్. యస్. యస్. శర్మగారి వందన సమర్పణతో సభ ముగిసినది. (వి. వి)

మెట్టు గ్రామ పంచాయతీ ఆఫీసు ప్రారంభోత్సవం

మెట్టు, ఏప్రిల్ 15

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా, మెట్టు గ్రామ పంచాయతీ ఆఫీసుకు మొన్న సాయంకాలం నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. అనంతరం జిల్లాపరిషత్ కార్యదర్శి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది

రేపల్లె తాలూకా మృతవీరులస్తారకోత్సవ సభ సన్నాహాలు

రేపల్లె, ఏప్రిల్ 15

గుంటూరుజిల్లా, రేపల్లెతాలూకా మృతవీరుల స్మారకోత్సవాన్ని జరుపుటకు యిటీవల్లే ఆమర్‌నగర్‌లో ఏప్రిల్ 13 వ తేదీన సమావేశం జరిగింది. అందులోకలఅభ్యోదయసంఘాన్ని ఎన్నుకొన్నారు. సమావేశమునకు శ్రీ మద్దాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. పార్టీ సభ్యులు, సానుభూతి పరులు సుమారు 80 మంది యిందులో పాల్గొన్నారు.

పట్టణ కమిటీ కార్యదర్శి శ్రీ వెలుగోటి బలరామయ్య, పురపాలక సంఘఉపాధ్యక్షులు శ్రీ మేకా రామకోటేశ్వరరావు గారలు మాట్లాడిన తదుపరి శ్రీ వెలుగోటి బలరామయ్య కార్యదర్శిగా, శ్రీ మద్దాల వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా, శ్రీ గుత్తికొండ సుబ్బారావు కోశాధికారిగా మరికొంతమంది సభ్యులతో అభ్యోదయ సంఘాన్ని ఎన్నుకొన్నారు తదనంతరం రు 121 లు చాగ్దానం వచ్చింది.

అక్కడే 9 రూపాయలు మామూలు అయినది. స్మారకసభలకు చందాలవసూళ్ళు చేయాలని నిర్ణయించినారు.

స్మారకోత్సవములు సందర్భంలో చెరుగుడు పోటీలు, నాటికల పోటీలు (రేపల్లె తాలూకా వరకు) రిక్షా పోటీలు, సైకిలు పందెము, తప్పెట్లనాయుడు పోటీలు జరుపుటకు కూడా నిర్ణయించినారు.

గుంటూరుజిల్లా మున్సిపల్ కార్మికుల సదస్సు

ఏప్రిల్ 19 వ తేదీన

గుంటూరు, ఏప్రిల్ 16

గుంటూరుజిల్లా మునిసిపల్ కార్మికుల సదస్సు ఏప్రిల్ 19 వ సర్వారావుపేటలో జరుగుతుంది. ఈ సదస్సుకు ప్రదేశ్ కార్మిక నాయకులు శ్రీ బోయభట్ల సత్యనారాయణగారు హాజరవుతారు. జిల్లాలోని ప్రతి బ్రాంచి నుండి 5 గురికి తక్కువ గాకుండా ప్రతినిధులను పంపాలి.

సదస్సు 19 వ ఉదయం గం 8 లకు ప్రారంభమౌతుంది. గనుక, ప్రతినిధులు 19 వ తేదీ ఉదయానికల్లా సర్వారావుపేట మునిసిపల్ వర్కర్స్ కాలనీకి రావాలి. జిల్లాలోని అన్ని బ్రాంచీలకు ఉత్తరాలద్వారా ఈ విషయం తెలియపర్చినామనీ, అని బట్టినా ముద్రకు పోయినా దీనినే ఆహ్వానంగా స్వీకరించి అన్ని బ్రాంచీలు ప్రతినిధులను పంపవలసినదనీ కోరుతూ ఆంధ్ర మునిసిపల్, లోకల్‌బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రౌతు నాగయ్యగారు కోరుతున్నారు.

భీమనపల్లి సమితి ప్రాథమికోపాధ్యాయుల నిరాహార దీక్ష

గుమ్మడిపల్లి, ఏప్రిల్ 16

తూర్పుగోదావరిజిల్లా భీమనపల్లిసమితిలోని దాదు 230 మంది ఉపాధ్యాయులు ఇటీవల ఒకరోజు నిరాహారదీక్షతో పాఠశాలలలో పని జేశారు.

తమసమస్యలు పరిష్కారం చేయటంలో సమితి అధికార్లు ప్రదర్శిస్తున్న అలక్ష్యంపై ఇరికి నిరసనగా యీరర్యత తీసుకొనవలసివచ్చింది.

సమితిలోని ఉపాధ్యాయులకు పరిష్కారం కావలసిన సమస్యలిని. "కొందరికి 1-11-53, 1-11-61 నాటి స్కేళ్ళు నిర్ణయించ లేదు. (2) 1962, 63 సం॥ లకు రెండు వార్షిక యింక్రిమెంట్లు యివ్వలేదు. (3) అదే సంవత్సరంలో ఉపాధ్యాయులు పెట్టిన వివిధ సెలవులు మంజూరు చేసి యుండలేదు. టి. ఏ. బిల్లులు యివ్వలేదు. 4 వజల సర్వీసు గల సెంపరరీ ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజు జేసి ప్రొబేషన్ డిక్లయిరు చేయలేదు. అర్హులైన వారిని టి. పి. ఎఫ్ చందా దారులుగా చేర్చలేదు. 40 సర్వీసు రిజిష్టర్లు పరిషత్తునుండి తెప్పించ లేదు.

మేడూరులో నోటీసైనా లేకుండా జప్తు

మేడూరు, ఏప్రిల్ 15

గన్నవరం తాలూకా మేడూరులో శ్రీ గోపిశెట్టి ముత్యాలుగారు లేని సమయంలో దౌర్జన్యంగా శిస్తుకట్టాలని నోటీసులైనా లేకుండా ఏప్రిల్ 30 వ సాయంత్రం 7-30 గంటలకు కరణం, మునసబు, మేడూరుపిర్కా రెవిన్యూ ఇనస్పెక్టరు కలసి ఇంటి తాళం బద్దలు కొట్టి 4 బస్తాలు వడ్లు, 5 బస్తాలు పులవలు, ఒక ఆవును గేదెను తోలుకొని పోయినారు. దీనిపై గ్రామస్థులు కలక్టరుకు, తాసీల్దారుకు ఏప్రిల్ 14 న పిటీషన్లు పెట్టినారు.

దుగ్గుదుర్రులో వ్యవసాయ కార్మికుల సమ్మె

కాకినాడ, ఏప్రిల్ 15

కాకినాడ తాలుకా దుగ్గుదుర్రు గ్రామములో వ్యవసాయకార్మికులు పురుషులకు 8మానికలు ధాన్యము కూలిగాని రు 2 లు గాని రోజూవారీ ఉండాలని స్త్రీకి రు 1.25 నయాపైసలుగాని వుండాలని సమ్మె సాగించుచున్నారు.

మంగళగిరి

గుంటూరుజిల్లా మంగళగిరి మేజర్ పంచాయతీలో 1963-64 సంవత్సరం ఇంట్లపన్నులు 97 శాతం వసూలు అయినవి. గత పది పరిశేసు సంవత్సరాల పన్నుల వసూలు శాతం కంటేశనసంవత్సరంఎక్కువశాతం పన్ను వసూలు జరిగినదని మంగళగిరి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. అప్పారెడ్డిగారు తెలియచేస్తున్నారు. (వి. వి.)

గొల్లలమామిడాడ

గొల్లలమామిడాడ పంచాయితీకి 1963-64 లో రావలసిన పన్నులన్నీ, బకాయిలతో సహా మార్చి 31 తేదీనాటికి వసూలు అయినవి.

తోపులు

బాకీలేకుండానే, జప్తు

నోటీసులో బాకీ ఉదాహరణ

ఆర్యా,

9-4-64 వ తేదీలోగా నేను కట్టవలసిన శిస్తు కట్టకపోతే పశువులను జప్తు చేయుదునని తాలూకా వీసుమంచి నాకు 6 వ తేదీని నోటీసు వచ్చినది. నేను 9, 10 తేదీలలో యింటివద్దనే వున్నాను. కాని జప్తు జరుగలేదు. నేను 11 వ తేదీని, మా అమ్మాయిని యిద్దరి పెండ్లి పనుల విషయంలో కాకినాడ వెళ్లినాను. నేను లేనిరోజున నా పశువులను జప్తుచేసి, పాయకరావుపేట బందిలదొడ్డిలో పెట్టినారు. పశ

"కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ ప్రసక్తిలేదు"

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ స్పష్టీకరణ

జమ్మూ, ఏప్రిల్ 18

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ ప్రసక్తి లేదని కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. యమ్. సాదిక్ నేడిక్కడ శాసన విందులో స్పష్టంచేశారు.

"కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం. కాశ్మీర్ భవిష్యత్తునుగురించి, రాష్ట్ర ప్రజలు తియ్యగులేని గట్టి పై ఖరిని తీసుకున్నారు. ఎటువంటి ఒత్తిళ్లైనా ఆ పైఖరిని మార్చలేవు" అన్నారు.

షేక్ అబ్దుల్లా ఇటీవల ఉన్యాసాలను గురించి ప్రస్తావించి సాదిక్ ఇలా అన్నారు.

"ఆయన చెప్పేదానిని ప్రజలు ఓపికతోనూ, సహనంతోనూ వింటున్నారు. ప్రజల సహనాన్ని, వారి అంగీకారంగా ఆయన భావిస్తే అది పొరపాటు."

కాశ్మీర్ సమస్యా పరిష్కారమార్గం అంటూ కొందరుచేసే సూచనలను ప్రస్తావించి "మీరు చెప్పేది ఎందుకూ పనికిమాలినది. మా ఎదయంలో తలదూర్చవద్దు" అని చెప్పేకాలం వచ్చిందని అన్నారు.

మతకల్లోల బాధితులకు ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఇటీవల మతకల్లోలంవల్ల నష్టపడిన వారికి మంచి పెట్టబడలిందిగా కోరుచూడరిస్సా ముఖ్యమంత్రికీ, జమ్‌షెడ్‌పూర్‌జిల్లా మెజస్ట్రేట్‌కూ, చెరో రూ॥ 50 వేలు పంపుకూ లేఖలువ్రాశారు.

ఈ డబ్బును ప్రధాని జాతీయ నిధినుంచి పంపారు.

ఐరాస సహాయ కార్యదర్శి రాక

కాశ్మీరు యుద్ధ విరమణరేఖ పరిశీలనకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కాశ్మీరులో ఐరాస బృందం కార్యకలాపాలు "మరింత సమర్థవంతంగా నిర్వహించే" విషయమై భారత ప్రభుత్వంతో సంభాషణలు జరిపేందుకు ఐరాస సహాయ కార్యదర్శి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ నేడిక్కడికి రావల్సిందిగా సుందీ వచ్చాడు

తన రాకకు రాజకీయ సంబంధాలతో ఎలాంటి విధి క్షం లేదని డాక్టర్ బంచ్ అన్నారు

కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖ దగ్గర అమలాయికి ఇంగా హెచ్చుమంది ఐరాస పరిశీలకులను నంపిస్తారా అని విలేకరులు ప్రశ్నించగా అది తమ పరిశీలనలో వుందని డాక్టర్ బంచ్ చెప్పాడు.

తాను కాశ్మీరు వెళ్ళి, అక్కడ వాస్తవంగా వున్న విషయం చూసి రాగలనన్నారు.

"భారత-పాకిస్తాన్ నాయకుల నిద్దరినీ కలుసుకుంటాను"

షేక్ అబ్దుల్లా ప్రకటన

బనిహాల్, ఏప్రిల్ 16

కాశ్మీర్ సమస్యపై ఒక తుదిపరిష్కారాన్ని సాధించడానికి తాను భారత - పాకిస్తాన్ దేశాల నాయకులను ఉభయులను కలుసుకుంటానని షేక్ అబ్దుల్లా నేడిక్కడ పునరుద్ఘాటించారు. ఉభయదేశాలకు అంగీకార యోగ్యంగా ఉంటానికి కాశ్మీర్ గురించిన ఏ పరిష్కార మార్గమూ శాశ్వతం కాజాలదని ఆయన అన్నారు. నిన్న రాడ్‌బెన్‌లోను ఈవేళ ఇక్కడ జరిగిన సదూపన్యాసాలలోనూ షేక్ అబ్దుల్లా పై పరంగా అన్నారు.

63-64 సంవత్సరం ధాన్యం పంట 360 లక్షల టన్నులని అంచనా

మద్రాసు, ఏప్రిల్ 16

1963-64 సంవత్సరంలో దేశంలో ధాన్యం పంట అంచనా 360 లక్షల టన్నులని కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఏ. శంకర్ నేడిక్కడ అన్నారు.

ఈ ఉత్పత్తి 1961-62 కంటే 1.5 శాతం అధికమని ఆయన చెప్పారు. అందువల్ల దిగుమతి ధర పెరగడం సమంజసంకాదని అన్నారు.

"జలకేంద్ర"కు ప్రారంభోత్సవం

హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో తయారయిన రవాణా ఓడ

విశాఖపట్నం, ఏప్రిల్ 16

నిన్నటినా స్టీడ నాగిగేషన్ కంపెనీకి, విశాఖపట్నం హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో తయారుచేసిన 12,600 టన్నుల రవాణా ఓడ "జలకేంద్ర"కు శ్రీమతి ఇందిరా గాంధీ నేడిదయం ప్రారంభోత్సవం జరిపారు.

నిన్నటినా కంపెనికి ఇక్కడ తయారుచేసిన ఓడలలో ఇది రెండవది. ఈ ఓడ జపాన్ హాటియార్డ్‌లో తయారయిన "ఎలక్ట్రా" సమానాలే వుంది.

నెహ్రూతో బంచ్ సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఐరాస రాజకీయ వ్యవహారాల, సహాయ కార్యదర్శి రాల్ఫ్‌బంచ్ నేడు ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూతో సంభాషణలు జరిపారు.

నేడు బంచ్ కలుసుకున్న వారిలో శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగశాఖ వ్యవహారాల కార్యదర్శి సి. ఎస్. ఝా, రాజేశ్వర్ దయాళ్ వున్నారు.

హైద్రాబాద్ - భీమవరం బస్సు సర్వీసు

హైద్రాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, హైద్రాబాద్ - భీమవరాల మధ్య ప్రస్తుతం నడుపుతున్న బస్సు సర్వీసు ఈ నెల 20 నుంచి రాత్రి సర్వీసుగా మార్చబడుతుంది.

హైద్రాబాద్‌లో రాత్రి 8 గంటలకు బయలుదేరే ఈ బస్సు మర్నాటి ఉదయం గం. 7.50 లకు భీమవరం చేరుకొంటుంది. (ఎ.పి.)

ఒకేరకమైన అమ్మకం పన్ను

విధించాలనే ఆలోచనగలదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఒకే రకమైన అమ్మకం పన్నును విధించాలన్న ప్రతిపాదన ఉత్తర మండలి కౌన్సిల్ పరిశీలనలో వుందని నేడు లోక్ సభలో డాక్టర్ యల్. యమ్. సింఘ్వీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖ ఉప మంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా తెలియ జేశారు.

18 వ తేదీ ప్రదర్శనలు

హైద్రాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైద్రాబాద్‌శాఖ, హైద్రాబాద్‌లో ఈ నెల 18 న వాస్‌గెజెటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు సంయుక్తంగా జరిపే ప్రదర్శనలో సంఘీభావ ప్రకటనకై పాల్గొంటుంది. వాటికి తోడుగా, బ్యాంకు, ఇన్సూరెన్సు, విద్యుచ్ఛక్తి శాఖల ఉద్యోగులంతా రాష్ట్రవ్యాపితంగా ఈ ప్రదర్శనలోపాల్గొంటారు. (ఎ. పి.)

అనరల్ కరియప్ప పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరిపి రావల్పిండి నుండి న్యూఢిల్లీకి తిరుగుప్రయాణం మయ్యాడు

మాస్కోలోని పశ్చిమ జర్మనీ వార్తాసంస్థ మూసివేత

మాస్కో, ఏప్రిల్ 16

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ హెచ్చరించారని మూడునెలల క్రితం ఒక తప్పుడు వార్తను ప్రకటించినందుకు మాస్కోలోని పశ్చిమజర్మనీ వార్తాసంస్థను మూసివేయ వలసిందిగా సోవియట్ ప్రభుత్వం కాబీదుయిచ్చింది.

ఆ వార్తాసంస్థకు చెందిన మాస్కో విలేకరి సోవియట్ యూనియన్‌ను విడిచి వెళ్ళిపోవడానికి 24 గంటలు వ్యవధి ఇచ్చింది.

సోవియట్‌యునియన్‌గురించి ఇటువంటి తప్పుడు వార్తలను, రెచ్చగొట్టే వార్తలను ప్రచురించుచున్నందువల్ల ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నదని టాస్ ప్రకటించింది.

ద. వియత్నాం సాయుధ పోరాటం

ఉభయపక్షాలలో 400 మంది మరణం

సైగాన్, ఏప్రిల్ 17

సైగాన్‌కు ఆగ్నేయంగా 130 మైళ్ళలో వియట్‌కాంగ్ కమ్యూనిస్టు గెరిల్లా దళాలకు, ప్రభుత్వ సైన్యాలకు మధ్య జరిగిన భీషణ పోరాటంలో ఇరువైపులవైపున సరిగా 200 మంది హతులయినట్లు నేడిక్కడికి వార్తలందాయి.

కేరళ కమ్యూనిస్టు సమితి సమావేశం

ఏప్రిల్ 21 వ తేదీనుండి

తిరువనంతపురం, ఏప్రిల్ 16

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం ఏప్రిల్ 21 నుండి 23 వ తేదీ వరకూ జరుగుతుంది.

ఇటీవలి పార్టీ పరిణామాలను గురించి చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

రాబడిపన్ను చట్టం సవరణకు నిర్ణయం

లోక్ సభలో ఆర్థిక మంత్రి టి.టి.కె. ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

లోక్ సభ ప్రస్తుత సమావేశం ముగిసేలోగా "రాబడిపన్ను చట్టంలో" కొన్ని సవరణలను ప్రతిపాదించే బిల్లును ప్రవేశపెడతానని ఆర్థికమంత్రి కృష్ణమాచారి, నేడు లోక్‌సభలో అన్నారు.

ఆర్థికశాఖ పద్దుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానంయిస్తూ. "నాల్గవ ప్రణాళిక వ్యూహాన్ని" గురించి ఇటీవల తాను ప్రణాళికా సంఘానికి, ప్రధానికి లేఖలు వ్రాశానని చెప్పారు.

ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునితో తనకు ఏర్పడిన విభేదాలు చేదని చెబుతూ, "నా సహచరులతోగాని, ప్రణాళికా సంఘంతోగాని నాకు మౌలికమైన విభేదాలులేవు."

తనకు ముందున్న ఆర్థికమంత్రి చేసిన పని గర్వకారణమయినదని, మొరార్జీని కొనియాడారు.

అవకతవక అంచనాలు

ప్రత్యక్ష పన్నులద్వారా రూ. 440 కోట్ల రాబడి వస్తుందని మొరార్జీ అంచనావేశారనీ, ఆ అంచనాలను 510 కోట్లకు తాను సవరించాననీ, చివరకు 521 కోట్లుగానీ, అంతకంటే కొంచెంఎక్కువగానీరాబడిఉంటుందని అన్నారు.

లోటుక్రింపున్న 291 కోట్లు విజాతికిలోటు కాదనీ, ప్రభుత్వానికి రావలసిన అనేక కోట్ల రూపాలకు సంబంధించిన కేసులు అనేకం కోర్టులలో నలుగుతున్నాయనీ, ఒక్క హైకోర్టులో 502 పిటీషన్లు వున్నాయని మంత్రి అన్నారు.

లోక్‌సభ ముందుకువచ్చే ప్రతిపాదనను అంగీకరిస్తే రాబడిపన్నుల వసూలు సుఖంగా జరుగుతుందని చెప్పారు.

విదేశీ పెట్టుబడులు మన పారిశ్రామిక వ్యవస్థను నాశనంచేస్తాయని శ్రీ మాలవీయా చేసిన వాదనను టి. టి. కె. తిరస్కరించారు.

ఆయ నింకా యిలా అన్నారు :

"అభివృద్ధి ముందు అవసరం. అభివృద్ధి లేనిదే జీవనస్థాయి పెరగదు."

ట్రాక్టర్ల ఉత్పత్తి

ట్రాక్టర్ల ఉత్పత్తి విషయం లో మనం పెద్ద అభివృద్ధి సాధించలేదు. అయితే అసలు అభివృద్ధి లేదనుకోరాదు. మూడు కంపెనీలు సంవత్సరానికి 11 వేల ట్రాక్టర్లు తయారుచేస్తున్నాయి. వాల్గవ ఫ్యాక్టరీ ఒక సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఆర్థికశాఖ పద్దుపై జరిగిన చర్చ వాడి వేడిగా వుంది.

అంతకుముందు చర్చలో పాల్గొన్న సభ్యులు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అభివృద్ధి పథకం ఫలితాలు సామాన్య మానవునికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

దేశంలో గుత్త పెట్టుబడుల ప్రమాదం పెరుగుతున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మిశ్రా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యాన్ని పెంచాలని ఆయన కోరారు.

గుత్తపెట్టుబడుల పెరుగుదలపై విచారణకు ప్రభుత్వం మళ్ళీ కమిషన్ నియమించి ప్రమోజనంలేదనీ, అవసరమయిన సమాచారం ప్రభుత్వాని కున్నదనీ, కావలసిందికార్యాచరణ అని శ్రీ కె. డి. మాలవీయా అన్నారు.

పన్నుల ఎగవేతను గురించి అన్ని పక్షాల సభ్యులు నొక్కిచెప్పారు. పన్నుల ఎగవేసే నేరస్తులను కఠినంగా శిక్షించాలని కోరారు.

శ్రీ యస్. యమ్. బెనర్జీ మాట్లాడుతూ ఆకలికీ, కోపానికీ మధ్య గోడ క్రమంగా సన్నగిల్లుతున్నదనీ, గోడ అదృశ్యమయ్యే రోజు కూడా దగ్గరకు వస్తున్నదనీ, దేశంలో అరాచక పరిస్థితి ఏర్పడే ప్రమాదం వుందనీ అన్నారు.

షేక్ అబ్దుల్లాకు కొద్ది అస్వస్థత

శ్రీనగర్, ఏప్రిల్ 16

షేక్ అబ్దుల్లా కాశ్మీరులోయ ప్రవేశాన్ని రేపటికి వాయిదా వేసుకున్నారు. కొంచెం జ్వరం తగిలి, గొంతునొప్పిగా వుండడంవలన ఈ వాయిదా అనివార్య మైంది.

షేక్ అబ్దుల్లా సహచరులైన మీర్జా అఫ్‌జల్‌బేగ్, మౌలానా ముహమ్మద్ అక్బర్‌లకుకూడ ఈవేళ ఉదయం నుండి జ్వరం తగులుతూ వుంది.

షేక్ అబ్దుల్లా ఏప్రిల్ 19 వ తేదీన శ్రీనగర్‌కు చేరేముందు విశ్రాంతిగా అంతంగా లలో రెండు రాత్రులు గడుపుతారు.

షేక్ అబ్దుల్లా ప్రపంచ పర్యటన చేయవచ్చునట

"డాన్" పత్రిక కథనం

కరాచీ, ఏప్రిల్ 16

"కాశ్మీరు ఆశయాలను" ప్రచారంచేసేందుకు అందరి సహాయాన్ని అర్థించేందుకు షేక్ అబ్దుల్లా ప్రపంచంలోని ముఖ్యమైన రాజధానులన్నింటినీ సందర్శించవచ్చునని ఆ పత్రిక పేర్కొన్నది.

"కాశ్మీరు విషయంలో ఏదో ఒక నిర్ణయం చేయవలసిన సమయం మీసన్నమైనది. స్వయం నిర్ణయాధికార లక్ష్యానికి పురోగమించే మార్గం నుండి వెనక్కి మళ్ళేసమస్య లేదు" అని ప్రస్తుతం లండన్‌లో వున్న షేక్ అబ్దుల్లా విలేకరులతో అన్నట్లు "డాన్" పత్రిక ప్రచురించింది.

ఇది యిలా వుండగా షేక్ అబ్దుల్లా పాకిస్తాన్‌ను, "ఆజాద్ కాశ్మీరు"ను సందర్శించి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో సంభాషణలు జరపడం దాగుంటుందని మీర్ వజీమహమ్మద్ యూసఫ్ అన్నారు.

శ్రీ యూసఫ్ ఇటీవల కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ వైఖరి వివరించడానికి మధ్య ఆసియా, ఆఫ్రికాదేశాలలో పర్యటించి వచ్చిన పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించివున్నారు.

వజీర్ మహమ్మద్ యూసఫ్ పత్రికా వారితో మాట్లాడుతూ "కాశ్మీరు విముక్తి కావడానికి ఇంకఎంతో కాలంపట్టుడు అని అన్నారు.

70 మంది రైల్వే వారికి మాన్యతా పత్రాల బహూకరణ

తిరుమనాపల్లి రైల్వే డివిజన్‌లో

తిరుమనాపల్లి, ఏప్రిల్ 17

దక్షిణ రైల్వే మండలం రెండవ పర్యాయం పిలిచిన నేడిక్కడ జరిగిన కొత్తగుడ్స్ రైల్వే వార్షోత్సవం సందర్భంగా రైల్వేమంచి పనివారికి గణనీయమైన వారి సేవకు ప్రతిఫలిగా, నగదు బహుమానంతో బాటు యోగ్యతా పత్రాలు బహూకరించబడ్డాయి.

బహుమాన గ్రహీతలలో గోల్డెన్ రాక్ అసిస్టెంటు స్టేషన్ మాస్టర్ శ్రీ చరదరాజన్, ఆర్కోణం పాయింట్స్‌మన్ శ్రీ అన్నామలై, విల్లుపురం డ్రైవర్ శ్రీ పి. నయ్యద్ ఖాదర్‌లు ఉన్నారు. వీరందరూ తీవ్రమైన రైల్వే ప్రమాదాలను నివారించినందుకు వీరికి నగదు బహుమానం ఇవ్వబడింది.

స్టేషన్ పరిశుభ్రతను బాగా కాపాడినందుకు వృద్ధాచలం స్టేషన్ మాస్టర్ శ్రీ ఆదుమైవారైకుకు 500 లు నగదు బహుమానం ఇవ్వబడింది.

భారత, పాకిస్తాన్ పాత్రికేయులకు శిక్షణ కేంద్రం

నెలకొల్పడానికి ఐరాస సంస్థ యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

భారతదేశం, పాకిస్తాన్‌లకు చెందిన పాత్రికేయులకు, సామూహిక కమ్యూనికేషన్ల సిద్ధాంతికి శిక్షణఇచ్చే ఒకశిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడానికి ఐరాసఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సంస్థ తలపెట్టినట్లు తన సంస్థ డిప్యూటీ డైరెక్టరు జనరల్ డా॥మెల్‌కర్ల్ ఆదివిషయ్య నేడిక్కడ వెల్లడించారు.

పాత్రికేయులకు శిక్షణ యిచ్చే ఒక సంస్థ ఇప్పటికే ఫిలిప్పైన్స్‌లో పని చేస్తున్నదనీ, ఆసియాలోని ఈ ప్రాంతంలో మరొకసంస్థ అవసరమని తాను భావిస్తున్నామని ఆయన అన్నారు.

ఐరాస ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సంస్థకు చెందిన 1965 - 66 బడ్జెట్‌లో ఈ ప్రతిపాదన చేర్చబడిందనీ, ఈ ప్రతిపాదనకు సంబంధించిన వివరాలు త్వరలోనే భారత ప్రభుత్వ సమాచారశాఖ మంత్రితోనూ, పాత్రికేయ సంస్థలతోనూ చర్చించ బడుతాయని ఆయన చెప్పారు.

బడ్జెట్ గ్రాంట్లకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఈ సంవత్సరపు సాధారణ బడ్జెటును సంబంధించిన అన్ని డిమాండ్లను విడి విడిగా లోక్ సభ నేటితో ఆమోదించడం పూర్తయింది.

పైనాన్సు బిల్లును రేపు ప్రవేశపెడతారు.

డాక్టర్ కె. బి. మీనన్ తాను సోషలిస్టు పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

బెంగాల్ ఇంజినీరింగ్ కార్మికుల నిరసన సమ్మె

వేతనాలు పెంచాలనీ, వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలనీ డిమాండ్

కలకత్తా, ఏప్రిల్ 16

ఇంజనీరింగ్ పరిశ్రమకు వేతనాలబోర్డు ఏర్పాటుచేయాలని, వేతనాలను 30 శాతం పెంచాలనీ, గ్రాట్యుయిటీ ప్రవేశపెట్టాలనీ డిమాండ్ చేస్తూ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రమంతటా ఇంజనీరింగ్ కార్మికులు నేడు "నిరసన సమ్మె" జరిపారు.

లోహ, ఇంజనీరింగ్ కార్మిక సమాఖ్య యిచ్చిన పిలుపు నందుకొని ఈ సమ్మె జరిగింది.

సమ్మె పూర్తిగా జయప్రదమయినదని కార్మికసంఘం ప్రకటించింది. సమ్మెవల్ల అనేక సంస్థలలో పని స్థంభించిందని ఇంజనీరింగ్ అసోసియేషన్ ప్రకటించింది.

డాక్టర్ బంచ్ జమ్మూ పయనం

యుద్ధవిరమణరేఖ పరిశీలనకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

జమ్మూ-కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖపట్ల అతిక్రమణలు జరుగకుండా తగిన కట్టుదిట్టం చేసేందుకుగాను ఐరాస బృందాన్ని పరిమితం చెందాలని భారతదేశం చేసిన అభ్యర్థనను ఐరాస గట్టిగానే పరిశీలించుతుందని వీమానాశ్రయంలో యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో పత్రికల వారితో ఐరాస సహాయ కార్యదర్శి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ అన్నాడు.

డాక్టర్ బంచ్ రెండురోజుల పాటు ఢిల్లీలో వుండి భారతమంత్రులతోనూ, అధికారులతోనూ మాట్లాడిన తరువాత జమ్మూకు బయలుదేరి వెళుతున్నారు. ఆయన అక్కడ యుద్ధవిరమణరేఖ వెంటగల స్థలాల్లో మూడు రోజుల పాటు పర్యటన జరుపుతారు.

'మలేషియా ఆసియా దేశమే'

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

సింగపూర్, ఏప్రిల్ 16

మలేషియా మాటికి మాటికి ఆసియా దేశమేనని, అందువల్ల ఆసియా - ఆఫ్రికా దేశాల సహకారాన్నిపొందా మలేషియా పాల్గొనవలసిందేనని భారత ప్రభుత్వం భావిస్తున్నదని భారత ప్రభుత్వ వ్యవహారాల శాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

బాలాల్లో నిన్న ముగిసిన ఆఫ్రికా - ఆసియా దేశాల సన్నాహక సమావేశంలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ స్వరణ్‌సింగ్ స్వదేశం తిరిగి వెళుతూ సింగపూర్ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగి సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయం ప్రకటించారు.

మలేషియా ప్రాదాన్యత సమస్యను ప్రక్కకు నెట్టడానికి ఈ సమావేశంలో ప్రయత్నం జరిగిందని, పైగా, ఇండోనేషియా, తదితర కొన్ని దేశాలు మలేషియాను అక్షేపించాలనే ప్రతిపాదన గట్టిగా వ్యతిరేకించాయని, అయితే ఈ సమస్యపై వోటింగ్ జరిగివుంటే మెజారిటీ సభ్యులు మలేషియా ప్రాదాన్యానికి అనుకూలంగా వోటు చేసి ఉండేవారని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

పబ్లిక్ రంగంలో ఉక్కు కర్మాగారాలు

ఈ యేడు లాభాలు ఆర్జించగలవని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పబ్లిక్ రంగంలోని ఉక్కు కర్మాగారాలన్నీ ఈ ఏడు మరింత చక్కటి ఫలితాల నివ్వడమే గాక లాభాలు కూడా ఆర్జించిపెట్టగలవని కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో ఆశాభావం ప్రకటించారు.

లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల కాలంలో పబ్లిక్ రంగంలోని పరిశ్రమలలో, ఉత్పత్తి వ్యయంపై శ్రీ జస్వంత్ సెహతా ప్రశ్నకు జవాబిస్తూ. పబ్లిక్ రంగంలో గల ఇతర అనేక కర్మాగారాలు ఇంకా నిర్మాణంలో ఉన్నాయనీ, ఇటీవల కొన్ని ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించాయనీ పేర్కొన్నారు.

పబ్లిక్ రంగంలోని ఉక్కు కర్మాగారాలలో ఉత్పత్తి చేయబడిన వివిధ రకాల ఉక్కు-ఉత్పత్తి రకాలను ప్రభుత్వం పునరాలోకనం చేస్తూన్నట్లు ఆయన చెప్పారు.

టీచర్సు గిల్డు మహాసభ కార్యక్రమం

తెనాలి, ఏప్రియల్ 15

గుంటూరుజిల్లా టీచర్సుగిల్డు ఉపాధ్యాయ మహాసభలు ఈ నెల 18, 19 తేదీలలో తెనాలిలో జరుగనున్న సందర్భముగా క్రింది విధముగా కార్యక్రమం నిర్ణయించబడినది.

18-4-64 ఉదయం గం. 8. జాతీయ పతాకావిష్కరణ, శ్రీ ఎ. యమ్. ముత్తులా (తెనాలి మునిసిపల్ కమిషనరు)ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ పతాకారోహణ, శ్రీ కె. రాజారావయ్య (ఉపాధ్యక్షులు, ఎ. పి. టి. యు). 8-30 గం చిత్రకళాప్రదర్శన విష్కరణ, శ్రీ టి. అబ్దుల్ రహమాన్ (ఎమ్. పి. యల్. టి. ఆర్. డి. డి. పి. ఐ ఇన్‌చార్జి) 11 గం విద్యా మహాసభలు ప్రారంభము. అధ్యక్షులు- శ్రీ పి. శ్రీరామమూర్తి (యం. ఎల్. సి కార్యదర్శి ఎ. పి. టి. యు) స్వాగతం - శ్రీ తవ్వా శ్రీరాములు (అభ్యర్థనసంఘాధ్యక్షులు)ప్రారంభోపన్యాసము-శ్రీకాను బ్రహ్మానందరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) కార్యదర్శి నివేదిక, శ్రీ పై. బాపయ్య (కార్యదర్శి గుంటూ. టీ గిల్డు) ప్రధాన పన్యాసము - శ్రీ అలపాటి వెంకట్రామయ్య (మునిసిపల్ మంత్రి) సందేశాలు- శ్రీ కాను వెంగళరెడ్డి (జిల్లాసమితి అధ్యక్షులు). శ్రీ నన్నపనేని వెంకట్రావు (ఎమ్. ఎల్. ఎ)సాయంత్రం 3 గం॥ విద్యార్థి విషయం వెంకయతో విద్యావిధానం అధ్యక్షులు డా॥ సి. రవివర్మ ఎమ్. ఎ. ఉపన్యాసకులు : శ్రీని. వి. కృష్ణారావు ఎమ్. ఎస్. సి. ఇ. ఎ, గోపాల కృష్ణమూర్తి ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి.

19-4-64 ఉదయం 8 గం॥లకు ప్రతినిధుల సభ. అధ్యక్షులు : శ్రీ ఎమ్. రామకృష్ణరావు (అధ్యక్షులు గుం. జి. టీచర్సు) గిల్డు. ప్రారంభకులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎమ్. ఎల్. ఎ.). సౌహార్దసందేశాలు : శ్రీ పి. వి: సుబ్బరాజు. (కార్యదర్శి వ. గో. జి. టీచర్సు గిల్డు) ఎమ్. దక్షిణామూర్తి. (కార్యదర్శి గుం॥ జి. యన్. జి. జి. టీచర్స్ అసోసియేషన్)

ఉపన్యాసకులు : డా॥ జి. వి. కృష్ణారావు. శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య. సింగరాజు రామకృష్ణయ్య. శ్రీ పి. శ్రీరామమూర్తి. పి. పి. రామచారి ఎమ్. ఎల్. సీలు.

సాయంత్రం గం 3 నుంచి 4 వరకు తీర్మానములు - ఎన్నికలు.

సాయంత్రం 6-30 గం. ముగింపు సభ. అధ్యక్షులు :

శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి. (ఆర్.డి.ఓ. తెనాలి)

ఉపన్యాసకులు : శ్రీ యన్. పి. రాజ్గోండ్ (ప్రిన్సిపాల్. వి. యన్. ఆర్. కాలేజి). శ్రీ ఈపూరు సుబ్బారావు (ఎం. ఎల్. ఎ) మొదలైనవారు పాల్గొంటారు. (వి. వి.)

అంతర్జాతీయ వాణిజ్య పరిశ్రమల ప్రదర్శన

1965-66లో బొంబాయిలో జరపడానికిభారత్ అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1965 డిసెంబర్, 1966 జనవరి, నెలల మధ్య బొంబాయిలో అంతర్జాతీయ వాణిజ్య, పరిశ్రమల ప్రదర్శన జరపడానికి భారత ప్రభుత్వం అమోదించినట్లు అంతర్జాతీయ వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ మహావీర్‌షా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఆర్. హెచ్. యాదవ్ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ షా ఈ విషయం తెలియ జేశారు. భారత ప్రభుత్వం కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనగలదని ఆయన అన్నారు.

న్యూజిలాండ్‌లో ఈ యేడు ఆగస్టు - సెప్టెంబర్ నెలల మధ్య జరగనున్న రెండవ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో పాల్గొనాలనుకూడా భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ మహావీర్‌షా తెలియజేశారు.

ఐరాస మహాసభ వాయిదాకై తటస్థ దేశాల యత్నం

ఐరాస, ఏప్రిల్ 16

ఈ ఏడాది ఐరాస వార్షిక మహాసభను అధ్యక్ష ఎన్నిక జరిగిన తరువాత, నవంబరులో ఏదో ఒక తేదీవరకు వాయిదా వేయుటానికి ఇరవై మూడు తటస్థదేశాల ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది. మామూలుగా ఈ మహాసభ సెప్టెంబరు నెలలోని మూడవ మంగళవారం ప్రారంభమవుతుంది.

ఈ ఇరవై మూడు తటస్థ దేశాలూ, ఇటీవల కొలంబోలోజరిగిన తటస్థ దేశాల సన్నాహక సమావేశంలో పాల్గొన్నవే.

తటస్థ దేశాల ద్వితీయ శిఖరాగ్ర సమావేశాన్ని అక్టోబరులో జరపాలని కొలంబో సమావేశంలో నిర్ణయించారు. ఐరాస మహాసభను సవంబరువరకు వాయిదా వేయించాలనే ప్రయత్నానికి ఇదొక కారణమని అనుకుంటున్నారు. అదేకాకుండా చైనా ప్రాతినిధ్యం సమస్యపైన, కాంగోలో ఐరాస జోక్యంతప్ప వాటా చెల్లింద నిరాకరిస్తున్నందుకు సోవియట్ యూనియన్ దేశాలపై చర్య తీసుకోవాలని అమెరికా మొదలైన దేశాల ప్రతిపాదనపై సి. చర్చను కొంత వాయిదా వేయాలనే అభిప్రాయం కూడా ఇందుకు మరొక కారణం అని అనుకుంటున్నారు.

ఈ ఇరవై మూడు దేశాల ప్రతినిధులు సమావేశమయి, ఐరాస మహాసభ వాయిదాకై ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. సోవియట్, అమెరికా దేశాలు రెండూ వాయిదాకు అనుకూలమే అని తెలుస్తోంది.

పాట్నాలో బ్యాంకు భీమా ఉద్యోగుల ప్రదర్శనలు

పాట్నా, ఏప్రిల్ 16

తమ కోర్కెల వారోత్సవం సందర్భంలో పనిముగించి పైగా బ్యాంకు భీమా, ఉద్యోగులు నేడిక్కడ బహిరంగసభ జరిపారు.

అఖిలభారత భీమా, బ్యాంకు ఉద్యోగుల సంఘాల పిలుపునందుకుని కోర్కెల వారోత్సవం ఏప్రిల్ 14 వ తేదీన ప్రారంభమైంది.

ఉద్యోగులు మొట్టమొదట ప్రదర్శనలు జరిపి ఆ తరువాత బహిరంగసభ జరిపారు.

భీమా ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడైన శ్రీ కే. సి. సింగ్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

ACCOUNT TEST

Andhra Pradesh Executive Officers Subordinate Officers Part I, II, P. W. D., Electricity, Local Board Employees & Headmasters Under Zilla Parishads. Postal Tution Offered Prospectus Free. Apply to

Account Test Institute, Madras-8

ఫస్టు ఫారం
మనదగ్గరకు వస్తుందా?
అవును
శ్రీ గిరిజా గ్రైండ్
చదివితే
మనం ఫస్టుఫారంలో
చేరుతాంగా!

కావలెను

లేబర్ వెల్ ఫేర్ ఆఫీసరుకావలెను.
అర్హతలు: సోషల్ వర్కులో మాస్టరు డిగ్రీలేక, గుర్తింపబడిన శిక్ష విద్యాలయపు ధృవపత్రం (సాంఘికశాస్త్రములో).
జీతం: అర్హతలు, అనుభవమును బట్టి.
పోస్టుబాక్సునెం.132 గుంటూరు 1 వ్రాయండి.

టెండరు నోటీసు

కాటూరు పంచాయతీ (కృష్ణాజిల్లా)

ది. 25-4-64 తేదీ సాయంత్రం 3 గంటల వరకు కాటూరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను పంచాయతీలో రిజిస్టరు పొందిన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదే దినము 3 గం॥ 10 ని॥లకు టెండర్లు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్లు కట్టనివి టెండర్లుగాని, రశీదు జతచర్చని టెండర్లుగాని అంగీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

పనివివరం: 1. నాయీ బ్రాహ్మణుల బజారుకు రబ్బిష్ పనిచేయుట. ఎస్టిమేటు రు. 1200/-, డిపాజిట్టు రు. 60/-.

పనివివరము: 2. పంచాయతీ ఏరియాలో గల పూరిచెడ్డ వరమటప్రక్క గొయ్యి మట్టితో పూడ్చి లెవల్ చేయుట. ఎస్టిమేటు రు. 1150/-, డిపాజిట్టు రు. 60/-.

(సం.) కాసిం షరీఫ్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కాటూరు పంచాయతీ.

ఆదర్శ టెక్నికల్ ట్రైనింగ్ స్కూలు, నిడుబ్రోలు

తల్పన విద్యింగ్సు - గుంటూరుజిల్లా.

పై పాఠశాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టెక్నికల్ డైరక్టరువారిచే (Recognise) మంజూరు చేయబడినది.

ఈ క్రింది వృత్తి విద్యా కోర్సులకు అడ్మిషన్స్‌కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. స్పిన్నింగ్, వీవింగ్, అండ్ అగ్రికల్చర్ (బాలురకు) కోర్సు 2 సం॥లు.
2. టైలరింగ్ (కుట్టుపని) (బాలికలకు) కోర్సు 2 సం॥లు.
3. లెదర్ వర్క్సు (షూమేకింగ్) బాలురకు కోర్సు 2 సం॥లు.
4. కార్పెంటరీ (వడ్రంగము) (బాలురకు) కోర్సు 3 సం॥లు.

పై కోర్సులందు శిక్షణపొంది ఉత్తీర్ణులైన యువతీ, యువకులకు ప్రభుత్వ టెక్నికల్ డైరక్టరువారిచే (I. S. L. C.) యిండస్ట్రియల్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ నొసగబడును. సదరు స్కూలు సర్టిఫికెట్ పొందినవారు ప్రభుత్వ హైయ్యర్ ఎలిమెంటరీ, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో (Croft Instuructors) వృత్తివిద్యా ఉపాధ్యాయులుగా పనిచేయు అర్హత గలిగియుండును. పంచాయతీ సమితులలో బాలికలకు సూయింగ్ టీచర్లుగాను, నవారు షెడర్లలో యిన్‌స్ట్రక్టర్లుగానూ పనిచేయు అర్హతకలిగి యున్నారు.

కనుక సదరు స్కూలునందు శిక్షణ పొందగోరు యువతీ, యువకులు తమ అర్జీలను ది 31-5-64 లోగా కరస్పాండెంటువారికి (రూ. 1-00) రిజిస్ట్రేషన్ ఫీజుతో పంపుకోవలెను. రిజిస్ట్రేషన్ ఫీజులేని అర్జీలు అంగీకరింపబడవు.

షరా: బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్సు గలవు. కులమత విచక్షణలేకుండా ఉచిత భోజనము నొసగబడును.

సాధారణ విద్యార్హతలు: 8 వ తరగతి లేక 8 వ ఫారము.

జి. ప్రసాద్,
కరస్పాండెంటు.
నిడుబ్రోలు, 16-4-64.

మత విద్వేషాన్ని రేకెత్తించే ప్రచారం

తగదని పాకిస్తాన్ ప్రభుత్వానికి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో మాట్లాడుతూ, భారత - పాకిస్తాన్ హోంమంత్రుల రెండవ సమావేశం జరుగనున్నదృష్ట్యా ఈ సమయంలో ఉభయ దేశాలలోనూ మతకల్లోలాలు సృష్టించి, లేదా వాటిని ఉద్రిక్తపరచే ఎలాంటి విషయాలు చెప్పగూడదని హోంమంత్రుల సమావేశంలో వచ్చిన అవగాహనను పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చాము.

ఇటీవల జరిగిన ఉభయదేశాల హోంమంత్రుల సమావేశంలో ఈ అవగాహనకు వచ్చినట్లుఆయన చెప్పారు.

భారత-పాకిస్తాన్ హోంమంత్రుల ద్వితీయ సమావేశం పాకిస్తాన్‌లో జరిగేలోపుగానేముస్లిములు భారతదేశం మరొకసారి పరిందవచ్చునని నేటి ఉదయం పాక్ రేడియో చేసిన ప్రసారాన్ని శ్రీ హేమబరువా ప్రభుత్వదృష్టికి తేగా శ్రీ శాస్త్రిపై విషయం చెప్పారు.

పాకిస్తాన్‌నుంచి వస్తున్న రేడియో ప్రసారాలు 'బాగా సహాయకారిగా' లేవని, హోంమంత్రుల ద్వితీయ సమావేశం జరిగే లోగా ఉభయ దేశాలలో మత తత్వ భావాలు సృష్టించేవిగాని, లేదా ప్రకోపింపజేసే విషయాలుగాని మాట్లాడరాదనే విషయాన్ని పాక్ ప్రభుత్వం దృష్టికి తేవలసి ఉన్నదని శ్రీ శాస్త్రి సభ్యునికి ఏకీభవించారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల చెలరేగిన కల్లోలాల ఫలితంగా అల్ప సంఖ్యాకవర్గాలకు చెందిన 2½ లక్షలమంది ప్రజలు భారతదేశానికి వలసవచ్చారని అంతకుముందు పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ పి.యన్. సప్రూ తెలియజేశారు. వారిలో 90 వేల మందికి స్వతంత్రపౌరులన్నారని ఆయన అన్నారు. త్రిపురలోనికి 35 వేలు, పశ్చిమ బెంగాల్‌లోనికి దాదాపు లక్ష వలసలై అయిదు వేల మంది ప్రవేశించారని ఆయన అన్నారు.

దేశ విభజన నంతరం పాకిస్తాన్ నుండి భారతదేశానికి ఇప్పటికి 90 లక్షల మంది ప్రజలు వలస వచ్చారని, ఇటీవల వలస వచ్చిన వారి సంఖ్య ఈ మొత్తంలో చేర్చబడలేదని, ఆయన అన్నారు.

భారతదేశం నుండి దాదాపు 60 లక్షల మంది పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారని, చెప్పారు.

శరణార్థులకు, పునరావాసాలు సౌకర్యాలు కలిగించడానికి ప్రభుత్వం 1964 మార్చి 31 వరకు దాదాపు అయిదు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ నుండి భారతదేశంలోనికి శరణార్థులు భారీ ఎత్తున వలస వస్తున్నారని, తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీల కిచ్చే ఆదరణ అత్యంత దారుణంగా ఉన్నదని, అందువల్లనే అక్కడ మైనారిటీలపై హింస హింసాకాండ జరుపబడిందని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

మంగళగిరిలో చౌకధాన్యం డిపోల ఆవశ్యకత

మంగళగిరి, ఏప్రిల్ 16

గుంటూరుజిల్లా మంగళగిరిలో బియ్యం ధరలుదారుణంగా పెరుగుతున్నవి. సుతకబియ్యం కిలో 0.65 నయాపైసలనుంచి 0.70 నయాపైసలు అమ్ముతున్నవి. పాతబియ్యం పేరుతో కిలో 0.80 నయాపైసలు కూడ అమ్ముతున్నవి.

పేదవర్గాల ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో చౌక డిపోలద్వారా నిర్ణీతధరలకు ఆహార పదార్థాలు అందించటానికి ఏర్పాటు చేస్తానని ప్రభుత్వం పదే పదే ప్రకటించుకొన్నప్పటికీ మాత్రమే అందుకు ఏర్పాటు చేస్తున్నది. ఉదాహరణకు గుంటూరుజిల్లాలో అనేక ప్రాంతాలలో చౌక డిపోలు ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. కాని ఏప్రిల్ మూడవ తేదీన గుంటూరుజిల్లా గజెట్‌లో ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్య వర్తక నియామకపు ఉత్తర్వు ప్రకారం గుంటూరు, నరసరావుపేట, ఒంగోలుతప్పా మిగిలిన పట్టణాలలో మాత్రమే బియ్యం నిర్ణీత ధరలకు అమ్మునటానికి ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించింది. సుతక రకం బియ్యం కిలో 0.52 నయాపైసల నుంచి 0.58 నయాపైసల వరకు; నాణ్యమైన రకం బియ్యం కిలో 0.66 నయాపైసల నుంచి 0.72 నయాపైసల వరకు ఆయా రకాల బియ్యం అమ్మాలనీ; నాణ్యము సుతక మొత్తం 14 రకాల బియ్యానికి పై మూడు పట్టణాలలో నిర్ణయించిన దుకాణాలలో అమ్ముతారనీ ఈ ఉత్తర్వులలో ప్రకటించారు. ఇది ఏప్రిల్ 3 వ తేదీ నుంచి అమలు జరుగుతుందని గుంటూరు జిల్లా కలెక్టరు జిల్లా గెజెట్‌లో ప్రకటించారు.

గుంటూరు జిల్లాలో పై మూడు పట్టణాలే కాక, చౌకడిపోల అవసరం కలిగినవి మరికొన్ని పట్టణాలుపున్నవి. మంగళగిరి జనాభా సుమారు 25 వేలు వుంటుంది. ఇందులో అధిక భాగం జనాభా చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవించే పేద ప్రజలు. ఇతర పేదవర్గాల ప్రజలలో కూడ బీడీకాకు కంపెనీలలాంటి చిన్న పరిశ్రమలలో పనిచేసి జీవించే పేద ప్రజలే. ఈ గ్రామంలో వ్యవసాయం మీద జీవించే ప్రజలు సుమారు పదివేలమంది కూడావుందురు.

నిత్యము కూలివారి చేసుకొని జీవించే పేద ప్రజలు పెరుగుతున్న బియ్యం ధరలను తప్పకొట్టే ఆదాయాన్ని సరిపెట్టుకోన లేక వస్తులతో బాధ పడుతున్నారు.

ముఖ్యంగా చేనేత పరిశ్రమపై జీవించే ప్రజలు, ఆహార పదార్థాల అధిక ధరల రాతిడికి అల్లాడి పోతున్నారు.

చేనేత ప్రజలు, ఆహార పదార్థాల ధరల పెరుగుదల వల్ల వృత్తికి సంబంధించిన సూలు రంగుల ధరల పెరుగుదలవల్ల రెండు విధాలా అడకత్తెరలో పోకమదిరి నలిగిపోతున్నారు.

సూలు ధరల పెరుగుదల చేనేత పరిశ్రమలో బట్ట విడుదల మందగించటంవలన చేనేత ప్రజలు కష్టపడి పనిచేసినూడ దినదిన గంతంగా ప్రభుత్వ నిర్ణయలనిన దుర్భర పరిస్థితిలో కృంగిపోతున్నారు.

చాకిచేసినందువల్ల తమ కొచ్చే ఆదాయంతో ఇబ్బందులను పోషించలేని పేద ప్రజలు వస్త్రములుంటున్నారు. అందువల్ల యిక్కడ చౌకడిపోలు అవసరమని ప్రతివారు భావిస్తున్నారు. (వి. వి.)

నాట్యగోష్ఠి వారి 'కన్యాశుల్కం'

విజయవాడ, ఏప్రిల్ 16

'నాట్యగోష్ఠి' బృందం హైద్రాబాద్ వారు ఈనెల 17 వ తేదీన గుంటూరులోను, 18 వ తేదీన విజయవాడలోను మహాకవి గురజాడ అప్పారావుగారు రచించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ప్రోత్సాహంతో ఈ బృందం రెండు సంవత్సరాల క్రితం మొదటి ప్రదర్శనను యిచ్చింది. తర్వాత సమాచార శాఖవారు, గురజాడ శతవార్షిక జయంతి సంఘంవారు ఈ ప్రదర్శనలను ప్రోత్సహించారు. నాట్య గోష్ఠి అధ్యక్షులయిన శ్రీ అబ్బూరి రామకృష్ణారావుగారు ఈ ప్రదర్శనానికి ప్రయోక్త.

ఇప్పటికి 20 సంవత్సరాల క్రితం శ్రీ అబ్బూరివారు నాట్యగోష్ఠి ధర్మాన్ని పురస్కరించుకుని 'నటాలి' అనే బృందం ద్వారా 'కన్యాశుల్కం' ప్రదర్శనాలు ఆంధ్రదేశమంతటా ముఖ్యపట్నాలలో ప్రదర్శింపజేశారు. మహాకవి రచనను సుమారు 2½ గంటలకాలం వక్రీకరించకుండా, చక్కగా రూపొందించటంగా రంగాన్ని ఎంచుకుని, కట్టుదిట్టంగా సరియైన నటీనటులతో ప్రయోగించారు. శ్రీ అబ్బూరి, ఈ నాట్యగోష్ఠి బృందం వారు ప్రదర్శించే రంగాలుకూడా ఆ నాడు వారు రూపొందించిన నాటక ప్రతి ఫలితమే. హైద్రాబాద్‌లో ఇంతవరకు ఈ బృందంవారు ప్రయోగించిన 5 ప్రదర్శనలు చూచినవారు గురజాడ రచనల ప్రభావం, ఈ సమాజపు ప్రయోగ పద్ధతిని, నటనాకౌశల్యాన్ని మెచ్చుకుని 'కన్యాశుల్కం' నాటకం నాటిదే కాదు. నేటికి కూడా సజీవమైన ఆధునిక కళారూపం అన్నారు.

ఈ 'నాట్యగోష్ఠి' సమాజ ఆశయాలు ముఖ్యంగా ప్రజలను, కళాకారులను దేశ విదేశాలలో ప్రఖ్యాతి చెందిన అపర్వ పురుషులయిన నాటక రచయితలతో, నాటక సంప్రదాయాలతో సన్నిహితులను చేయడం. ఇందుకుగాను వీరు గురజాడవారి కన్యాశుల్కం. క్షుద్రపురి 'మృచ్ఛకటికం' ఇబ్సెన్ 'డాల్స్‌హౌస్' గ్రీకు నాటకం 'ఏడిపస్ రెక్స్' నాటకాలు తమ ప్రమోగకార్యక్రమంలోచేర్చుకొన్నారు. రెండో ఆశయం ముఖ్యమైన రచయితలను, కళాకారులను ఒకచోటచేర్చి 'నాటకాన్ని సజీవ కళారూపంగా మల్చడానికి కావలసిన పరిశోధనలు చేయించడం.' ఈ ఆశయసిద్ధికోసం వీరు హైద్రాబాద్ నగర సమీపంలో 'కళాకారులకాలనీ' ఒకటి ఏర్పరచి, అక్కడే పరిశోధనకు, ప్రయోగానికి వీలుగా 'నాట్యమందిర నిర్మాణం' తలపెట్టారు. ఈ ఆశయాలు సఫలమవడానికిగాను శ్రీ అబ్బూరివారి నేతృత్వంలో శ్రీ ఎ. ఆర్. కృష్ణ, శ్రీయన్. ఆర్. మంత్రి, శ్రీ రామచంద్ర కాళ్యన, శ్రీ రామన్నపంతులు, శ్రీ సోమేశ్వర రావు, శ్రీ రామశాస్త్రి, డా. పన్నూరి గోపాలమూర్తి వంటి ముఖ్యకార్యకర్తలు, మరి 20 మంది వర్తమాన కళాకారులు అహర్నిశలూ కృషి చేస్తున్నారు. ఆ కృషి తొలివిలతమే ఈ 'కన్యాశుల్కం' నాటక ప్రదర్శనం.

1980 నాటికి ఉచిత నిర్బంధప్రాథమికవిద్య

సంపూర్ణంగా అమలు జరుపబడుతుందని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రాజ్యాంగంలోని ఆదేశ సూత్రానుసారం, అనుసంధి వచ్చులగేంద్ర ప్రాయంలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యావిధానం అమలు జరపటం 1980 నాటికల్లా పూర్తిగా సాధ్యం కావచ్చని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడిక్కడ వెల్లడించారు.

ఢిల్లీ రోటరీక్లబ్బు సమావేశంలో "భారత దేశంలో విద్య" అనే అంశంపై మాట్లాడుతూ, ఈ ప్రాయపు పిల్లల్లో పాఠశాలకు వెళ్ళే పాఠశాల విద్యార్థులలో 60 శాతం మేరకు బాలురే నని, బాలికలు విద్య విషయంలో ఇంకా వెనకబడి ఉన్నారని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్య సందర్భంగా సంఖ్యకూ, ఉన్నత పాఠశాల విద్యలో గుణానికిప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుందని ఆయన అన్నారు. యూనివర్సిటీ విద్యాప్రమాణాలు హైస్కూళ్ళలోని ప్రమాణాలపై ఆధారపడి ఉండవని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత శీఘ్రమైన పెద్ద సమస్యలో ఒకటనీ, కరెస్పాండెన్స్ కోర్సులు, ఉపాధ్యాయుల శిక్షణకై పార్ట్‌టైమ్ విద్యాబోధన సంస్థలు ఈ సమస్యను పరిష్కరించగలవని శ్రీ చాగ్లా ప్రకటించారు.

షేక్ అబ్దుల్లా వైఖరికి హైద్రాబాద్ ముస్లిం నాయకుని నిరసన

హైద్రాబాద్, ఏప్రిల్ 16

జైలునుంచివిడుదలై సతర్వాతఅబ్దుల్లాప్రవర్తనగాలు, ఆయనపై ప్రజలుంచిననిర్వాసాన్నివమ్ము చేసేవిగావున్నవని స్థానికకాశ్మీర్ ప్రజాప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. హషీమ్ నేడొక ప్రకటనలో స్పష్టంచేశారు.

"అబ్దుల్లా విడుదలను వివక్షణ వున్నవారంతా హర్షించారు. రెండుజాతుల సిద్ధాంతాన్ని ఖండించటంతో లౌకిక రాజ్యాంగం కోసం ఆయన గతంలోజరిపిన పోరాటమే అందుకు కారణం. కాని తన గతవర్తనను ఆయన మర్చిపోవడం దురదృష్టకరం."

ఎంత గొప్పవారయినా చరిత్ర గమనాన్ని వెనక్కు మరల్చలేరు. భారతదేశంలోని కోట్ల ముస్లిములను అబ్దుల్లా మరచిపోయినా, భారత ముస్లిముల నిర్ణయమే చివరకు నెగ్గుతుందని అబ్దుల్లా గమనించాలి.

మంగళగిరిలో జాతీయ సత్యాగ్రహసమితివారి సత్యాగ్రహం

మంగళగిరి, ఏప్రిల్ 15

గుంటూరుజిల్లా మంగళగిరి డిప్యూటీ తహశీలుదారు కార్యాలయముముందు నేటి ఉదయం 11 గంటలమందే 1 గంటవరకు జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యాన నలుగురు జనసంఘ కార్యకర్తలు సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహాల వెంట 200 మంది ప్రజలు పూరేగింపుగా వచ్చారు. సత్యాగ్రహాన్ని బలపరుస్తూ గ్రామంలో హర్తాలుకూడా జరిగింది.

14 వ తేదీ రాత్రి జాతీయ సత్యాగ్రహ సమితి అధ్యర్యాన హనుమంతునిమిడ్డివద్ద బహిరంగసభ జరిగింది. ఈ సభకు శ్రీ అవ్వారి శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీ జాస్తాడి యజ్ఞనారాయణ మరికొందరు ఉపన్యసించారు. (వి. వి.)

* * *

నర్సాపురపు గోదావరిజిల్లా, చింతలపూడి తాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఏప్రిల్ 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చింతలపూడిలో జరుగుతుంది జిల్లా సమితి నూతన కార్యదర్శి శ్రీ యం వి యన్ కవర్తి సమావేశంలో పాల్గొంటారు

బాండుంగ్ సభ సన్నాహక సమావేశం ఫలితాలు

సర్దార్ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఇటీవల జకార్తాలో జరిగిన రెండవ బాండుంగ్ సభ సన్నాహకసమావేశఫలితంప్రశంసనీయమనని, ఆ సమావేశంలో పాల్గొన్న దేశాల అభిప్రాయాలను అతి సంక్షిప్తంగా ప్రతిబింబించక పోవచ్చని ఈ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

జకార్తా నుండి తిరిగి వచ్చిన వెంటనే పాలం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆసమావేశంలో పాల్గొన్న దేశాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను దృఢంగానూ, నిశ్చితంగానూ చెప్పినప్పటికి, సమావేశంలో సద్భావపూర్వక వాతావరణం ఉన్నదని చెప్పారు.

సన్నాహక సమావేశంలో ఇరవై రెండు దేశాలు పాలొన్నాయని, ఏడు లేక ఎనిమిది దేశాల తరపున విదేశాంగమంత్రులు, మిగతా వాటి తరపున ఆయా దేశాల రాయబారులు పాల్గొన్నారని సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

అందరికీ ఆమోదయోగ్యమైన సంయుక్త నిర్ణయాలు సాధించడానికే ప్రయత్నించడం జరిగిందని ఆయన అన్నారు.

స్నేహపూర్వకమైన ఆతిథ్య సత్కారం, అత్యద్భుతమైన సమావేశం ఏర్పాట్లు చేసినందుకు అభినందిస్తూ, భారత ప్రతినిధివర్గానికి జకార్తాలో ఉన్నంతకాలం ఇండోనేషియా ప్రభుత్వమూ, ప్రజలూ చూపిన ఆప్యాయతను, మైత్రికి శ్రీ స్వరణ్‌సింగ్ కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ స్వరణ్‌సింగ్‌తో పాటు అజీంహుసేన్, శ్రీ ఐ. జె. బహదూర్‌సింగ్‌లు కూడా ఉన్నారు. మిగతా ప్రతినిధివర్గ సభ్యులు న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

పాక్ సరిహద్దులో పరస్పరం కాల్పులు

పాకిస్తానీయులచే యుద్ధ విరమణ రేఖ అతిక్రమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

నేషెరాకు వాయువ్యంగా 12 మైళ్ళ దూరంలో యుద్ధవిరమణ రేఖను దాటి పాకిస్తానీయులు 20 మంది ఇవలి ప్రక్కకు వచ్చారని నేడిక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

అక్కడికి 700 గజాల యివతలనుండి భారతీయ కావలదళం కాల్పులను సాగించింది.

పాకిస్తానీయులు ఎనుదు కాల్పులు జరిపారు. కాని ఆ తరువాతపాకిస్తాన్ అక్రమిత ప్రాంతంలోకి ఉపసంహరించుకొన్నారు.

పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖనుదాటిందని ఒక ఫిర్యాదును పంపించింది.

నాట్యగోష్ఠి వారి కన్యాశుల్కంలో ఒక దృశ్యం



రామప్పంతులుగా శ్రీ ఎ. ఆర్. కృష్ణ, మధురవాణిగా శ్రీమతి సత్తిరాజు, లుబ్ధావధానులుగా శ్రీ ఎన్. ఆర్. శాస్త్రి

ధాన్యం వ్యాపారుల సభ

(2 వ పేజీ తరువాయి)

లోపల, వెలుపలకూడ 1964లో రైతులుండే ఎకరాకు రెండు బస్తాల చొప్పున ధాన్యమును నేరిస్తామనీ, మిల్లర్లనుండి నేకరించమనీ స్పష్టంగా ప్రకటించడం జరిగినది. అయినప్పటికీ, 16-11-63వ తేదీన రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గం సమావేశమై ఒక తీర్మానముద్వారా రాష్ట్ర ప్రభుత్వమును స్పష్టమైన విధానమును ప్రకటించమని కోరినది. అంతేకాకుండా, క్రొత్తపంట మార్కెట్టులోకి వచ్చేస్తుంది. ధరలనేమైనా నిర్ణయిస్తారా, లేక మా గిట్టుబాటు చూచుకొని మేము ఖరీదులు సాగింపవచ్చునా అనికూడా వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వమునకు వ్రాయటం జరిగినది. "ఎంతకాలం వేచియున్నా జవాబులేదు" దాంతో రైస్ మిల్లర్లందరూ ప్రొక్యూరు మెంటు, ధరలనిర్ణయం కూడ లేదుగదా యని హెచ్చు ధరలకు ధాన్యం కొనుగోళ్ళు చేయటంజరిగింది. అనుకోకుండా, 1963 డిసెంబరు 21 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్‌లోని నాల్గు సర్కారు జిల్లాలలోను, నెల్లూరు, వరంగల్, నిజామాబాద్ జిల్లాలలోను మిర్చర్లద్దయున్ను ధాన్యం,బియ్యం నిల్వలలోనూటికి 40 వంతులను నిర్బంధంగా సేకరిస్తామని ఉత్తర్వులను జారీచేస్తూ వెంటనే వసూళ్ళు ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ అనుకోనని సంఘటనను రైస్ మిల్లర్లు విస్తుపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వద్దకు వెళ్ళి ఇది దర్మం కాదని విన్నవించుకొన్నాము, అయినా ప్రభుత్వ దృక్పథమును మార్చలేక పోయినాము. నాటినుండి నేటికి ఆ సేకరణ అలాగే కొనసాగుతున్నది. హెచ్చు ధరలకు ధాన్యం కొనుగోలుచేసి ప్రభుత్వమునకు సేకరణ పథకం క్రింద నూటికి 40 వంతులు సప్లయిచేస్తూ, మిల్లర్లు విపరీతమైన నష్టాలను పొందుతున్నారు. 40 వంతుల సేకరణ పోను మిగిలిన 60 వంతులు రాష్ట్రం వెలుపలకు అనగా మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రములకు ఎగుమతులు చేసుకొనుటకు అవకాశం ఇస్తామన్నారు. ఇచ్చినట్లే ఇచ్చారు. కొన్ని జిల్లాలలో మధ్య మధ్య ఆపివేస్తున్నారు. ఈ రకంగా మిల్లర్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొన వలసి వచ్చినది.

ధరలను అదుపు చేయుటకు ప్రభుత్వమునకు అనేక చట్టముల క్రింద అధికారములు వుండనే వున్నవి. ఇవి చాలవని రోజుకొక్క క్రొత్త చట్టమును తెస్తున్నారు. దాంతో పని భారం పెరుగుట మినహా ప్రయోజనములు లేకుండా పోవుచున్నవి. క్రొత్తగా 1964 ఏప్రిల్ ఒకటినుండి ఆహార ధాన్యముల లైసెన్సింగు ఉత్తర్వులను అమలు పరచారు. ఈ చట్టం ప్రకారం వ్యాపారం చేయుటే దుర్లభం కాగలదు. ఒక హోల్‌సేల్ వ్యాపారి ఇంకొక హోల్‌సేల్ వ్యాపారికి అమ్మరాదు; ప్రతి మూడు మాసములకు వికరణాధికారులు తేల్చి ప్రభుత్వమునకు తెలుపవలెనట; ఇవన్నీ సాధ్యంకాని విషయాలు. అందుకే మేము ఈ నిబంధనలను అమలు చేయలేమని మొర పెట్టుకొంటున్నాం.

నేను చివరకు మిమ్మందరను ప్రార్థించేది ఏమనగా రైస్‌మిల్లర్లు ధాన్యోత్పత్తిదారులు ఒకరికొకరు ఏ సమస్య ఈ ఇరువురిలో ఎదురైనా, ఇరువురిలో ఏకమైన్యాయమైన పరిష్కారమునకు ప్రయత్నింపవలెనని మాత్రమే నేను కోరుతున్నాను.

శ్రీ వద్దే శోభనాద్రి సమావేశపు అధ్యక్షత వహిస్తూ రైతులకు న్యాయం చేకూర్చే విధానాన్ని ప్రభుత్వం అవలంబించగలదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సోవియట్‌ను ఎదిరించగల శక్తి అమెరికా కున్నదా? డిగోల్ ప్రశ్న

పారిస్, ఏప్రిల్ 11

పశ్చిమ దేశాలపై సోవియట్ యూనియన్ దాడిచేసే పక్షంలో అమెరికా సహాయం చేయగల సామర్థ్యాన్ని డిగోల్ నేడు ప్రశ్నించారు.

తన సొంత అణ్వస్త్ర బలం లేకుండా ఫ్రాన్సు విశ్వసించదగిన మరో దేశరక్షణ కింద్ర ఉండజాలదు అని ఆయన అన్నారు.

ప్రత్యేకత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొంటుందని దేశ ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ డిగోల్ అన్నారు.

పెట్రోలియం పరిశ్రమాభివృద్ధికి అమెరికా పెట్టుబడులు

గణనీయమైన పాత్ర నిర్వహిస్తాయని శ్రీ హుమాయూన్ కబీర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గం నేడు భారత ప్రభుత్వ పెట్రోలియమ్, రసాయనిక శాఖా మంత్రి హుమాయూన్ శ్రీకబీర్‌ను కలసుకొని ఆయనతో చర్చలు జరిపారు.

భారత దేశంలో ఉభయులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా పెట్రోలియం, రసాయనిక పదార్థాల పరిశ్రమల అభివృద్ధికై అమెరికన్ పెట్టుబడులు గణనీయమైన పాత్రను నిర్వహించగలవని శ్రీ కబీర్ ఈ ప్రతినిధి వర్గంతోచెప్పారు. పెట్రోలియంనుండి ఉత్పత్తి చేసేటటువంటి రసాయనికపదార్థాల పరిశ్రమల అభివృద్ధికై భారతదేశం విశేషంగా అవకాశకలిగిందనిదేశంలో,అనేక పెట్రోలియం-రసాయనిక పరిశ్రమలు నెలకొల్పడానికి భారత ప్రభుత్వం పథకాలు తయారు చేసిందని శ్రీ కబీర్ తెలియచేశారు.

నాటక కళాపరిషత్ కార్యదర్శి విజ్ఞప్తి

గుడివాడ, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ నాటక కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ వసల సూర్యచంద్రరావుగారు ఇలా ప్రకటన చేశారు:

అనంతపురములో ఏప్రిల్ 26, 27, 28, 29 తేదీలలో జరుగు ఆంధ్ర నాటక కళా పరిషత్తు 23 వ వార్షిక మహాసభలకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. ఈ మహాసభల సందర్భమున నాటికా, నాటక ప్రత్యేక పారితోషిక ప్రదర్శనముల పోటీలు, సంగీత నాటక గోష్ఠి కార్యక్రమములు, ప్రముఖ నటీ నటుల కళాకారుల సన్మానములువున్నవి. చిరకాలమునకు రాయలసీమలో జరుగుచున్న యీ పరిషత్ ద్వైవార్షిక మహాసభలకు రాయలసీమ నుండియే గాక, యావదాంధ్ర ప్రదేశమునుండి, నటీ నటప్రముఖులు, నాటక సమాజములవారు, కళాకారులు, కళాభిమానులు, పరిషత్తు జీవితులు, పోషకులు, ఎల్లరును విచ్చేసి మహాసభల కార్యక్రమము విజయవంతము గావింపవలయునని ప్రార్థిస్తున్నాను.

కనిపించుటలేదు

రుద్రరాజు సుబ్బరాజు, వయస్సు 18 సంవత్సరాలు ఎడుపుగా వుండును. 2-4-64 వ తేదీ నుండి కనిపించుటలేదు. ఆచూకీ క్రింది అడ్రసుకు తెలిసిన తగిన బహుమతి యివ్వగలము.

పి. భగవాన్ రావు,
మాజీ పంచాయతీ ప్రెసిడెంటు,
గణపవరం, వ. గో. జిల్లా.



B.S.C.
Quality Shoes

ఉత్పత్తిచేయువారు:
బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుట